# ప్రజాశక్తి

శుక్రవారం 23 మే 2025 | 8 పేజీలు | ఎన్‌టిఆర్ | కృష్ణా

ఎన్‌టిఆర్ జిల్లా మినీ మహానాడులో మాట్లాడుతున్న టిడిపి జిల్లా అధ్యక్షుడు నెట్టెం రఘురాం

# బుడమేరు ఆధునీకరణకు చర్యలు

## టిడిపి ఎన్‌టిఆర్ జిల్లా మహానాడు తీర్మానం

**ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం :** బుడమేరు ఆధునీకరణకు, పునరుద్ధరణకు చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరుతూ టిడిపి ఎన్‌టిఆర్ జిల్లా మినీ మహానాడు తీర్మానించింది. చింతలపూడి లిఫ్ట్ ఇరిగేషన్‌ను త్వరగా పూర్తి చేయాలని, జి.కొండూరు మండలంలో ఇండస్ట్రియల్ కారిడార్‌ను అభివద్ధి చేయాలని కోరింది. ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లిలోని సీపీ కన్వెన్షన్‌లో గురువారం ఆ పార్టీ ఎన్‌టిఆర్ జిల్లా మినీ మహానాడు జరిగింది. ముందుగా పార్టీ జాతీయ జెండాను ఆవిష్కరించారు. జోహార్ ఎన్టీఆర్, జై తెలుగుదేశం, జై చంద్రబాబు అంటూ నినాదాలు చేశారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మహానాడులో చేసిన తీర్మానాలను పార్టీ జిల్లా అధ్యక్షుడు నెట్టెం రఘురాం వెల్లడించారు. టిడిపి వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావుకు భారతరత్న ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు. ఆ తీర్మానాలు ఇలా ఉన్నాయి. ఇబ్రహీంపట్నంలోని ఎన్‌టిటిపిఎస్ నుండి విడుదలవుతున్న బూడిద కాలుష్యాన్ని నివారించాలి. విజయవాడలో కృష్ణానది రిటైనింగ్ వాల్ వెంబడి మూడు పంపింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసి, వర్షాకాలంలో నీటిని పంప్ చేయాలి. కొండ ప్రాంతాలు, దేవాదాయ, ఇరిగేషన్, పురావస్తు స్థలాల్లో నివసిస్తున్న వారి స్థలాలను రెగ్యులరైజ్ చేయాలి. కొండ ప్రాంతాల నుంచి రోడ్లపైకి వచ్చే నీటిని, కాలనీల్లో నిల్వ ఉండే మురుగు నీటిని తొలగించడానికి అవుట్ ఫాల్ డ్రైన్లు నిర్మించాలి. స్ట్రామ్ వాటర్ స్కీమ్‌లో భాగంగా పుల్లేటికట్ట డ్రెయిన్, మాచవరం డౌన్‌లోని డ్రెయిన్, నిర్మలా కాన్వెంట్ నుంచి పటమటలంక ద్వారా వెళ్లే డ్రెయిన్ నిర్మాణం చేపట్టాలి. విజయవాడలో యుజిడి పాత లైన్ల స్థానంలో కొత్తవాటిని నిర్మించాలి. ఆటోనగర్ టెర్మినల్ నుండి రామవరప్పాడులోని ఏలూరు రోడ్డు వరకు, జవహర్ ఆటోనగర్ నుంచి కానూరు ఆటోనగర్ వరకు, మహానాడు రోడ్డు నుండి కంకిపాడు వరకు రోడ్ల

(మిగతా 2లో)

# ప్రజా సమస్యలపై చర్చ నిల్

- 17 అంశాల్లో ఒక్కదానిపైనే చర్చ
- గౌరవ వేతనాలు, ప్రోటోకాల్‌పై ప్రభుత్వ వైఖరికి నిరసన
- ఉమ్మడి కృష్ణాజిల్లా జడ్‌పి సమావేశాన్ని బహిష్కరించిన జడ్‌పిటిసిలు, ఎంపిపిలు
- హాజరుకాని మంత్రులు, ఎంఎల్‌ఎలు

జడ్‌పి సమావేశంలో నిరసన తెలుపుతున్న జడ్‌పిటిసిలు, ఎంపిపిలు

**ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) :** ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్న తీరు తెన్నులు, అభివద్ధి కార్యక్రమాల అమలుపై ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ లోటుపాట్లను సరిదిద్దుకుంటూ ప్రజలకు మంచి జరిగేలా నిర్ణయాలు తీసుకోవాల్సిన అధికార, ప్రతిపక్ష పార్టీలు తమ బాధ్యతను విస్మరిస్తున్నాయి. ఇందుకు గురువారం జరిగిన ఉమ్మడి కృష్ణాజిల్లా జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశమే నిదర్శనంగా నిలుస్తోంది. జడ్‌పి సర్వసభ్య సమావేశం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక అధ్యక్షతన గురువారం మచిలీపట్నంలోని జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్లో జరిగింది. ఈ సమావేశానికి అధికార పార్టీ ప్రజా ప్రతినిధులతోపాటు ప్రతిపక్ష పార్టీ ప్రజా ప్రతినిధులు స్థానిక ప్రజాప్రతినిధులు హాజరై, ప్రజా సమస్యలతో పాటు అభివద్ధి సంక్షేమ కార్యక్రమాలపై చర్చించి సమీక్షించాల్సిన అవసరం ఉంది. అయితే అధికార పార్టీకి చెందిన మంత్రులతోపాటు ఒక్క శాసనసభ్యుడు కూడా సమావేశానికి రాకపోవడం శోచనీయం. అలాగే ప్రతిపక్ష పార్టీకి చెందిన జడ్‌పిటిసిలు, ఎంపిపిలు వచ్చిన గ్రామాల్లో వారికి జరుగుతున్న ప్రోటోకాల్ ఉల్లంఘన, వారి గౌరవ వేతనాలపైనే పట్టుపట్టి సమావేశాన్ని బహిష్కరించి అజెండాలో అంశాలు చర్చించకుండా సమావేశం ముగియడానికి కారకుయ్యారనే విమర్శలు వినిపిస్తున్నాయి. మూడు నెలలకు ఒకసారి జరిగే జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు సమావేశం దష్టికి తీసుకువచ్చి చర్చించి పరిష్కార మార్గం సూచించేలా సమావేశాలను సద్వినియోగం చేసుకోవాలి. అయితే గురువారం జరిగిన సర్వసభ్య సమావేశం ఇందుకు విరుద్ధంగా సాగింది. ప్రతిపక్ష పార్టీ

(మిగతా 2లో)

## అభివృద్ధి పనులకు రూ.30 కోట్ల జడ్‌పి నిధులు

### జడ్‌పి చైర్‌పర్సన్ ఉప్పాల హారిక వెల్లడి

జిల్లాల్లో పలు అభివద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు జడ్‌పి నిధుల నుండి రూ.30 కోట్లు కేటాయిస్తూ జడ్‌పి సమావేశంలో తీర్మానం చేసినట్లు ఉమ్మడి కృష్ణాజిల్లా జడ్‌పి చైర్‌పర్సన్ ఉప్పాల హారిక తెలిపారు. మచిలీపట్నంలోని జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాలులో హారిక అధ్యక్షతన ఉమ్మడి కష్ణాజిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అభివద్ధికి కేటాయించిన ఈ నిధులను ఎంపిపిలు, జడ్‌పిటిసిలు సద్వినియోగం

(మిగతా 2లో)

మాట్లాడుతున్న జడ్పీ చైర్ పర్సన్ ఉప్పాల హారిక

# విమానాశ్రయ విస్తరణ పూర్తి చేయాలి

- అడ్వైజరీ కమిటీ చైర్మన్, మచిలీపట్నం ఎంపి బాలశౌరి

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి వల్లభనేని బాలశౌరి, చిత్రంలో ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)

**ప్రజాశక్తి - గన్నవరం :** విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయ విస్తరణ, అభివద్ధి పనులను వేగవంతం చేసి నిర్ణీత సమయానికి పూర్తి చేయాలని విజయవాడ ఎయిర్ పోర్ట్ అడ్వైజరీ కమిటీ చైర్మన్, మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి అధికారులను ఆదేశించారు. గన్నవరం విమానాశ్రయం విశిష్ట అతిథుల భవనంలోని కాన్ఫరెన్స్ హాల్లో గురువారం విజయవాడ ఎయిర్ పోర్ట్ అడ్వైజరీ కమిటీ కో చైర్మన్, విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని), కమిటీ సభ్యులు, ఇతర అధికారులతో కలిసి ఆయన విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయ విస్తరణ అభివద్ధి పనుల పురోగతి, సమస్యలపై సమీక్షించారు. న్యూ ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ భవన నిర్మాణం, సీలింగ్, ఎలివేషన్ పనులు, కారు పార్కింగ్ ఏరియా, సబ్‌స్టేషన్ నిర్మాణం, ఇతర మౌలిక వసతుల ఏర్పాటు తదితర అభివద్ధి పనులు ఆశించిన స్థాయిలో ముందుకు సాగకపోవడం పట్ల ఎంపిలు బాలశౌరి, కేశినేని శివనాత్ అసహనం వ్యక్తం చేశారు. ఆయా పనుల ఆలస్యానికి గల కారణాలపై ఆరా తీస్తూ ఏమైనా సమస్యలు తలెత్తితే తమ దష్టికి తీసుకురావాలన్నారు. బాలశౌరి మాట్లాడుతూ విమానాశ్రయ విస్తరణ, అభివద్ధి పనులను అత్యంత ప్రాధాన్యతగా భావించి నిర్ణీత సమయానికి పూర్తి చేసే దిశగా అధికారులు కషి చేయాలని సూచించారు. విజయవాడ విమానాశ్రయం నుండి కొత్త అంతర్జాతీయ సర్వీసులు ప్రారంభించాలని, ముఖ్యంగా శ్రీలంక, థాయిలాండ్, దుబాయ్, యుఎస్‌ఎ వంటి ప్రాంతాలకు డైరెక్టర్ సర్వీసులను నడిపే విధంగా చర్యలు తీసుకోవాలని ఎయిర్ ఇండియా, ఇండిగో, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ సంస్థ అధికారులను కోరారు. అదేవిధంగా విమానాశ్రయ విస్తరణలో భాగంగా నెలకొన్న భూ సమస్యలు, కోర్టు వివాదాలు, ఏలూరు కాల్వపై వంతెన నిర్మాణం, రైతులకు పరిహారం చెల్లింపు వంటి సమస్యల పరిష్కారానికి కషి చేయాలని అధికారులకు సూచించారు. ఎంపి శివనాథ్ మాట్లాడుతూ విమాన ప్రయాణికుల డిమాండ్ మేరకు అవసరమైన సర్వీసులను నడపాలని, ముఖ్యంగా కొచ్చిన్, అహ్మదాబాద్, వారణాసి వంటి ప్రాంతాలకు కొత్త సర్వీసులను నడపాలని కోరారు. అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు సూచనల మేరకు విమానాశ్రయంలో కూచిపూడి నత్య కళారూపాలు ఎలివేషన్ పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా ప్రయాణికుల సౌకర్యార్థం బడ్జెట్‌తోపాటు స్టార్ హోటళ్ల

(మిగతా 2లో)


ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం

ఉద్యోగ అవకాశాలు

విలేకర్లు కావలెను

ప్రజాశక్తి దినపత్రికలో పని చేసేందుకు కింది ప్రాంతాలకు విలేకరులు కావలెను.

ఎన్‌టిఆర్ జిల్లా
- విజయవాడ నగరం (ఎన్‌టిఆర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్, విలేకరులు, యాడ్ ఎగ్జిక్యూటివ్‌లు)
- విజయవాడ రూరల్
- పెనుగంచిప్రోలు

కృష్ణాజిల్లా
- పెనమలూరు
- బాపులపాడు
- పెదపారుపూడి
- గూడూరు
- కృత్తివెన్ను
- మోపిదేవి
- పెడన

ఆసక్తి గల వారు తమ బయోడేటాను కింది నెంబర్లకు వాట్సాప్‌గానీ, vjadesk@gmail.com మెయిల్‌కుగానీ పంపగలరు

:: హాజరుకావాల్సిన చిరునామా ::
ప్రజాశక్తి కార్యాలయం
తాడేపల్లి

సంప్రదించాల్సిన నెంబర్లు
9490099206, 9490099530, 9490099218

## అంబేద్కర్ ఓపెన్ వర్సిటీ ఏర్పాటుకు ఆమోదం పట్ల హర్షం

**ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :** రాష్ట్రంలో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఏర్పాటుకు రాష్ట్ర మంత్రివర్గ ఆమోదం తెలపడం పట్ల ఇండియన్ అంబేద్కర్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఉప్పులేటి తారకప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. చాలాకాలం నుంచి యూనివర్సిటీ ఏర్పాటుకు డిమాండ్ చేస్తున్నామని, ఇప్పటికి అది కార్యరూపం దాల్చటం సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. యూనివర్సిటీని ఏలూరు - విజయవాడ మధ్య ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. స్థల సేకరణ చేసి నిర్మాణ పనులు ప్రారంభించాలని, పోస్టులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ యూనివర్సిటీ ఏర్పాటుకు కృషి చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు, విద్యా మంత్రి లోకేష్‌కు ధన్యవాదాలు తెలిపారు.

## యుటిఎఫ్ ఆధ్వర్యాన బదిలీల ఆన్‌లైన్ సేవలు

**ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :** యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నగరంలోని యుటిఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో ట్రాన్స్ఫర్ అప్లికేషన్ ఆన్లైన్ సేవలను గురువారం ప్రారంభించారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి యస్ పి మనోహర్ కుమార్, రాష్ట్ర అధ్యక్షుడు నక్కా వెంకటేశ్వర్లు, ప్రచురణ కమిటీ చైర్మన్ ఎం.హనుమంత రావు, ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ .సుందరయ్య, జిల్లా సహాధ్యక్షులు శ్రీ ఎం కష్ణయ్య, జిల్లా కోశాధికారి పి.నాగేశ్వర రావు, ఐక్య ఉపాధ్యాయ సంపాదక వర్గ సభ్యులు జె రామకష్ణ., జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు వి. కొండల రావు, ఎస్. చల పతి రావు, శేష కుమారి, మొహియుద్దీన్ బాషా తదితరులు పాల్గొన్నారు. హైస్కూల్ హెచ్‌యంలు 22వ తేదీ లోపు, స్కూల్ అసిస్టెంట్లు 24వ తేదీ లోపు, ఎస్జిటి లు 27 వ తేదీలోపు ఆన్లైన్లో అప్లికేషన్ సబ్మిట్ చేయాలని యుటిఎఫ్ నేతలు తెలిపారు.

## కొనసాగుతున్న గ్రంథాలయ వర్క్‌షాప్

**ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :** విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ, గ్రంథాలయ పునర్వికాస ఉద్యమ వేదిక ఎన్టీయార్ జిల్లా, స్వేచ్ఛ ఆంధ్ర సంయుక్త ఆధ్వర్యంలో నగరంలోని పుస్తక మహోత్సవ గ్రంథాలయంలో నిర్వహిస్తున్న గ్రంథాలయ వర్క్‌షాప్ గురువారం 3వ రోజుకు చేరుకుంది. పుస్తక శోధన, పఠనం, రాయడం, ఏ ఏ రంగానికి చెందిన పుస్తకాలు ఎక్కడ ఉంటాయి, బార్ కోడింగ్ ఎలా ఉంటుంది వంటి గ్రంథాలయ శాస్త్ర సంబంధ విషయాల పరిశీలన, బుక్ మార్క్స్ తయారు చేయడం, క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు పుస్తకాలను జ్ఞాపికగా అందజేశారు. నిర్వాహకులు మనోహర్ నాయుడు, లక్ష్మయ్య, గోళ్ళ నారాయణరావు, రెహమాన్, అరసం అరుణకుమార్. తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమ సమన్వయ కర్త గోళ్ళ నారాయణ రావు మాట్లాడుతూ ఈ నెలాఖరు వరకు జరిగే కార్యక్రమం ద్వారా సెలవు రోజుల్లో పిల్లలు గ్రంథాలయాలకు వెళ్లి పుస్తక పఠనానికి, మాత బాష వికాసానికి కషి చేస్తామని, తల్లిదండ్రులు తమ పిల్లలను విద్యా సాంస్కృతిక రంగాల్లో భాగస్వాములను చేసి వారి మనో వికాసానికి తోడ్పడాలని అన్నారు.

## గ్రీన్ టాక్స్ తగ్గింపుపై లారీ ఓనర్ల హర్షం

**ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :** రవాణా వాహనాలపై గత ప్రభుత్వం హరిత పన్ను సంవత్సరానికి రూ. 25 వేల వరకు పెంచడాన్ని కూటమి ప్రభుత్వం సమీక్షించి గణనీయంగా తగ్గించడం పట్ల ది కష్ణా డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నాగుమోతు రాజా, ఆంధ్రప్రదేశ్ లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి వై.వి.ఈశ్వరరావు హర్షం వ్యక్తంచేశారు. ఇకపై 7-12 ఏళ్ల నాటి వాహనాలకు ఏటా రూ.1,500, అలాగే 12 ఏళ్లు దాటిన వాహనాలకు రూ. 3 వేల మేర గ్రీన్ ట్యాక్స్ వసూలుకు రాష్ట్రప్రభుత్వం నూతన మార్గదర్శకాలు జారీచేయడం పట్ల వారు కతజ్ఞతలు తెలిపారు.

## మొదటిపేజీ తరువాయి

సభ్యులు వెళ్లిపోవడంతో ఖాళీగా ఉన్న కుర్చీలు

## ప్రజా సమస్యలపై చర్చ నిల్

ప్రజాప్రతినిధులు తమ గౌరవ వేతనాలు, ప్రోటోకాల్‌పై పెట్టిన శ్రద్ధ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, జిల్లాల్లో పేరుకుపోయిన సమస్యలపై పెట్టలేదని ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు. ఉమ్మడి కృష్ణాజిల్లా పరిధిలో కష్ణా, ఎన్టీఆర్‌జిల్లాలతోపాటు ఏలూరు జిల్లాలోని నూజివీడు, కైకలూరు నియోజకవర్గాలు ఉన్నాయి. మూడు నెలలకొకసారి జరిగే సర్వసభ్య సమావేశానికి ఈ మూడు జిల్లాల నుండి ప్రజా ప్రతినిదులు, జిల్లా కలెక్టర్లు, సంబధిత శాఖల అధికారులు హాజరవుతారు. ఇంతమంది ప్రముఖులు హాజరయ్యే సమావేశాన్ని అధికార, ప్రతిపక్ష పార్టీల ప్రజా ప్రతినిధులు ఆయా జిల్లాల అభివద్ధిపై సమీక్షించి చర్చించకుంటే అటు వారికి, ఇటు ప్రజలకు ఉపయోగ కరంగా ఉంటుంది. సమావేశంలో చర్చించేందుకు 17 అంశాలు అజెండాలో పొందుపరిచారు సంబంధిత శాఖల అధికారులు. అయితే సమావేశం ప్రారంభం కాగానే వైసిపి జడ్‌పిటిసిలు, ఎంపిపిలు గ్రామాల్లో జరుగుతున్న అభివద్ధి కార్యక్రమాలకు తమకు ఆహ్వానం అందటం లేదని, ప్రోటోకాల్ ప్రకారం తమకు ఆహ్వానం అందించాల్సిన అధికారులు తమను విస్మరిస్తూ అవమానపరుస్తున్నారని ధ్వజమెత్తారు అలాగే రెండు సంవత్సరాల నుండి తమకు గౌరవ వేతనాలు రావడం లేదదని, తాము సమావేశానికి రావాలంటే తాము సొంతంగా ఖర్చులు భరాయించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేవారు. రెండేళ్లుగా తమకు గౌరవ వేతనాలు ఇవ్వకపోతే ఎలా అని అధికారులను ప్రశ్నించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు మాత్రం ప్రతినెలా వేతనాలు తీసుకుంటారని, తాము కూడా వారికిలాగే ప్రజల ద్వారా ఎన్నికైన ప్రజాప్రతినిధులమేనని, తమ పట్ల ఇంత వివక్ష దేనికని ప్రశ్నించారు. జిల్లా పరిషత్ వ్యవస్థను ఏం చేయాలనుకుంటుందో ప్రభుత్వం చెప్పాలని సభ్యులందరూ పోడియం వద్దకు దూసుకువచ్చి తమ నిరసన వ్యక్తం చేశారు. దీనిపై సంబంధిత అధికారుల వద్ద నుండి సరైన సమాదానం రాకపోవడంతో సమావేశాన్ని బహిష్కరిస్తున్నామని ప్రకటించి బయటకు వెళ్లిపోయారు. దీంతో అజండాలో ఉన్న ఒక్క అంశంపై కూడా పూర్తి స్థాయిలో చర్చ జరగలేదు. జిల్లా పరిషత్ ఇన్చార్జి సిఇఒ ఆనంద్ కుమార్ వెళ్లి సుమారు గంటన్నరపాటు వారితో చర్చలు జరిపినా ఉపయోగం లేకుండా పోయింది. దీంతో సమావేశాన్ని ముగిస్తున్నట్లు చైర్‌పర్సన్ హారిక ప్రకటించారు. దీంతో మూడు జిల్లాల నుండి వచ్చిన అధికారులు వెనుతిరిగారు. సమావేశాల నిర్వహణలో బాధ్యతగా వ్యవహరించాల్సిన అధికార, ప్రతిపక్ష పార్టీలు ఇందుకు విరుద్ధంగా వ్యవహరించడంతో ప్రజలు పెదవి విరుస్తున్నారు. మళ్లీ మూడు నెలల వరకు సమస్యలపై చర్చించే అవకాశం రాదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ప్రజా ప్రతినిధులకు గౌరవం ఇవ్వడం లేదు...అందుకే బహిష్కరించి వెళ్లిపోయారు : జడ్‌పి చైర్‌పర్సన్**

మండలాల్లో జరిగే అధికారిక కార్యక్రమాల గురించి ప్రోటోకాల్ ప్రకారం ఎంపిపి, జడ్‌పిటిసిలకు సమాచారం అందించడంలేదని, పిలవడంగాని చేయడంలేదని జడ్‌పి చైర్‌పర్సన్ ఉప్పాల హారిక ఆవేదన వ్యక్తం చేశారు. వారికి ఇవ్వాల్సిన గౌరవం ఇవ్వడం లేదని, దీంతో వారు సమావేశం బహిష్కరించి వెళ్లిపోయారని మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. ఈ వ్యవస్థను నిర్వీర్యం చేయకూడదనుకుంటే తక్షణమే దీనిపైన ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఎంపిపి, జడ్‌పిటిసిల గౌరవేతనం చెల్లింపునకు ప్రభుత్వానికి రెండుసార్లు బిల్లులు పంపినా చెల్లింపు కాలేదన్నారు. దీనిపై ప్రభుత్వం ఆలోచించి స్థానిక సంస్థలకు విలువ ఇచ్చి చెల్లించాలన్నారు. గత ప్రభుత్వం నుండి ఈ బిల్లులు పెండింగ్లో ఉన్నాయన్నారు.

**ప్రోటోకాల్ నిబంధన పాటించాలి**
**కృష్ణాజిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ**

ప్రభుత్వం జారీ చేసిన ప్రోటోకాల్ నిబంధనను అన్ని ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, క్షేత్రస్థాయి అధికారులు తప్పనిసరిగా అనుసరించాలని కష్ణాజిల్లా ఇన్ఛార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ సూచించారు. ఇందుకు భిన్నంగా ఎవరు ప్రవర్తించినా క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. జడ్పీ నిధుల నుండి రూ.30 కోట్లను మండలాలకు కేటాయించినట్లు చెప్పారు. ఆయా ప్రాంతాల్లో జరిగే పనుల్లో తప్పకుండా స్థానిక ప్రజా ప్రతినిధులను ముఖ్యంగా ఎంపి, ఎంపిపి, జడ్‌పిటిసిలను భాగస్వాములను చేయాలన్నారు. గౌరవ వేతనం చెల్లింపు విషయమై ప్రభుత్వానికి నివేదిక పంపుతామన్నారు.

**అధికారిక కార్యక్రమాల్లో ప్రోటాకాల్ తప్పనిసరి**
**ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ**

మండలాల పరిధిలో జరిగే అధికారిక కార్యక్రమాల్లో ప్రోటాకాల్ తప్పక పాటించాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అన్నారున. స్థానిక ఎంపీపీ, జడ్పిటిసి లకు విధిగా సమాచారం అందించాలన్నారు. జిల్లా పరిషత్ పనులను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని తీసుకున్న చర్యలపై వచ్చే సమావేశానికి నివేదిక సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.

## అభివృద్ధి పనులకు రూ.30 కోట్ల జడ్‌పి నిధులు

చేసుకోవాలని సూచించారు. దీంతో సభ్యులు చప్పట్లతో తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు. గ్రామాల్లో మంచినీటి పథకాలు బాగా పనిచేయాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా తాగునీటిని సరఫరా చేయాలని జడ్‌పి చైర్‌పర్సన్ కోరారు. సమావేశంలో ఘంటసాల జడ్‌పిటిసి సభ్యులు తుమ్మల మురళీకష్ణ మాట్లాడుతూ శ్రీకాకుళంలో చెరువు మట్టిని కొందరు అక్రమంగా తవ్వి 200 ట్రిప్పర్లతో తరలిస్తున్నారని, కానీ అధికారులెవరూ పట్టించుకోవడంలేదని ఫిర్యాదు చేశారు. దీనిపై వివరాలు తెలుసుకునేందుకు సంబంధిత గనుల శాఖ అధికారులను విచారిద్దామని జడ్‌పి చైర్‌పర్సన్ పిలిచారు. అయితే సంబంధిత అధికారులు సమావేశానికి గైర్హాజరయ్యారు. దీంతో ముఖ్యమైన సమావేశం అయినప్పటికీ ఎందుకిలా నిర్లక్ష్యంగా ఉంటున్నారని ప్రశ్నించారు. ఉమ్మడి కష్ణా జిల్లాకు చెందిన ప్రతి ఒక్క ప్రభుత్వ శాఖ అధికారి తప్పకుండా సర్వసభ్య సమావేశానికి హాజరయ్యేలా చూడాలని కలెక్టర్లను కోరారు. జడ్పీ కో ఆప్షన్ సభ్యులు ఎండీ గౌస్, పలువురు ఎంపిపిలు, జడ్‌పిటిసిలు మాట్లాడుతూ తమకు తమ మండలాల పరిధిలో వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో జరిగే అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనాలని అధికారులు ఎలాంటి సమాచారం అందించడం లేదని సమావేశం దష్టికి తీసుకువచ్చారు. తొలుత పెహల్గాం ఉగ్రదాడిలో మరణించిన వారికి సభ్యులు సంతాపం తెలిపారు. కొద్దిసేపు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. అలాగే ఆపరేషన్ సిందూర్‌ను అభినందిస్తూ, అశువులు బాసిన వీర జవాన్లకు నివాళులర్పించారు. ఈసమావేశంలో ఏలూరు జిల్లా నూజివీడు సబ్ కలెక్టర్ స్మరణ రాజ్, ఉమ్మడి కష్ణాజిల్లా ఎంపిపిలు, జడ్‌పిటిసిలు, కృష్ణా, ఎన్‌టిఆర్, ఏలూరు జిల్లాలకు చెందిన వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బుడమేరు ఆధునీకరణకు చర్యలు

నిర్మాణాలు చేపట్టాలి. రాణిగారి తోట ప్రాంతంలో కష్ణలంక వద్ద రెండు సబ్ వేలు బందర్ రోడ్డునకు కనెక్టింగ్‌గా ఏర్పాటు చేయాలి. ముక్త్యాల వేదాద్రి ఎత్తిపోతల పథకాన్ని ప్రభుత్వం సత్వరమే పూర్తిచేయాలి. 2024లో వచ్చిన భారీ వరదలకు తువ్వ కాలువకు పడిన భారీ గండ్లను పూడ్చేందుకు రూ.3 కోట్లు, కొణతమాత్మకూరు, గోళ్లమూడి, పెనుగంచిప్రోలు లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల మరమ్మతులకు, వరదలకు దెబ్బతిన్న పాలేరు నదిపై ఉన్న కె.అగ్రహారం బ్రిడ్జి, బూదవాడ-అన్నవరం బ్రిడ్జిలకు, మునేరుపై లింగాల వద్ద ఉన్న బ్రిడ్జి పునర్నిర్మాణాలకు, దాములూరు వద్ద వైరా నదిపై అప్రోచ్ రోడ్లను పూర్తి చేసేందుకు, కంచల ఎత్తిపోతల మరమ్మత్తులకు ప్రభుత్వం నిధులు కేటాయించాలి. వైకుంఠపురం-దాములూరు బ్రిడ్జి అండ్ బ్యారేజ్, కంచికచర్ల మండలం దొనబండ నుంచి కీసర వరకు ఆర్ అండ బి రహదారి, కంచికచర్ల మండలం కీసర నుంచి వీరులపాడు మండలం రంగాపురం వరకు రహదారి, చందర్లపాడు మండలం ముప్పాళ్ల గ్రామం నుంచి పొక్కునూరు వరకు ఆర్ అండ్ బి రహదారి, చందర్లపాడు మండలం తుర్లపాడు గ్రామం నుంచి చందర్లపాడు వరకు పంచాయతీరాజ్ రహదారి, చందర్లపాడు మండలం గుడిమెట్లలో వెంకటమ్మ కట్ట ఎత్తిపోతల పథకం నిర్మించాలి. చందర్లపాడు మండలం బొబ్బిళ్లపాడు, పొక్కునూరు-3 ఎత్తిపోతల పథకాలకు అనుమతించాలి. వీరులపాడు మండలంలో తాగు, సాగునీటి సమస్యను పరిష్కరించాలి. సింగ్‌నగర్‌లో రెండు ఫ్లైవోవర్, గుణదల నుండి ఉలవచారు కంపెనీ మీదుగా వెళ్లే ఫ్లైవోవర్, గుణదల నుండి డాన్ బాస్కో స్కూల్ మీదుగా వెళ్లే మరో ఫ్లైవోవర్ నిర్మాణాలను వెంటనే ప్రారంభించాలి. బుడమేరు వరద నివారణకు శాశ్వత చర్యలు తీసుకోవాలి. మధురానగర్ పప్పుల మిల్లు నుండి వాంబే కాలనీ మీదుగా వెళ్లే ఫ్లైఓవర్‌ను తక్షణమే ప్రారంభించాలి. ముత్యాలంపాడు - అయోధ్య నగర్ మధ్య ఏలూరు కాల్వపై వంతెన నిర్మించాలి. కొత్త రాజరాజేశ్వరిపేట - పాత రాజరాజేశ్వరిపేట మధ్య ఆర్‌యుబిని ఏర్పాటు చేయాలి. వన్‌టౌన్లో నైజాం గేట్, జెండా చెట్టు, చనుమోలు వెంకట్రావు ఫ్లైఓవర్, భవానీపురంలో ఉన్న డ్రైన్లకు తక్షణమే మరమ్మతులు చేపట్టాలి. కొండ ప్రాంత వాసులకు ఇళ్ల పట్టాలు ఇచ్చి రిజిస్ట్రేషన్ చేయాలి. పిట్లవారి ఎత్తిపోతల పథకాన్ని పూర్తిచేయాలి. తిరువూరు నియోజకవర్గంలో రూ.126 కోట్లతో సురక్షిత కష్ణా నదీ జలాల పైలెట్ ప్రాజెక్టును పూర్తిచేయాలి. కష్ణానదీ జలాలను ఎ.కొండూరు మండలంలోని అన్ని ప్రాంతాలకు అందించాలి. ఎ.కొండూరు మండలంలో శాశ్వత డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలి. వినగడప-కట్టలేరు బ్రిడ్జి నిర్మాణం పూర్తిచేయాలి. జిల్లా మినీ మహానాడులో పార్టీ జిల్లా అధ్యక్షుడు నెట్టెం రఘురాం, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), ఎంఎల్‌సి ఆలపాటి రాజేంద్రప్రసాద్, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా, మాజీ ఎమ్మెల్సీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న, విజయవాడ తూర్పు శాసనసభ్యులు గద్దె రామ్మోహన్, జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), ఉమ్మడి కష్ణాజిల్లా మాజీ చైర్ పర్సన్ గద్దె అనురాధ, మాజీ ఎమ్మెల్సీ పరుచూరి అశోక్ బాబు, నాగార్జున సాగర్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ కోట వీరబాబు, టీడీపీ అధికార ప్రతినిధి రఫీ తదితరులు పాల్గొన్నారు. మహానాడుకు విచ్చేసిన ఎంఎల్ఎలకు, ప్రజాప్రతినిధులకు, టిడిపి శ్రేణులకు స్థానిక శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ స్వాగతం పలికారు.

విమానాశ్రయ విస్తరణ పూర్తి చేయాలి

ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. గత సంవత్సర కాలంలో జరిగిన అభివద్ధి పనుల పురోగతి, ఎయిర్ పోర్టు మాస్టర్ ప్లాన్, మౌలిక వసతుల కల్పన, ఎయిర్ లైన్ సర్వీసులు, కొత్త ప్రాజెక్టులు, సమస్యలపై ఎయిర్పోర్ట్ డైరెక్టర్ లక్ష్మీ కాంత్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ, కృష్ణా జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు, ఎయిర్పోర్ట్ జనరల్ మేనేజర్ కే రామాచారి, ఎయిర్పోర్ట్ ఆపరేషన్స్ హెడ్ వినీత్ కుమార్, సహాయ మేనేజర్ శ్రీలేఖ, గుడివాడ డివిజన్ ఆర్డిఓ జి.బాలసుబ్రమణ్యం, కమిటీ సభ్యులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## హత్య కేసులో నిందితుడు అరెస్ట్

**ప్రజాశక్తి - విజయవాడ :** ఈ నెల 15న మాచవరం పిఎస్ పరిధిలోని విజయనగర్ కాలనీలో హత్యకు గురైన శ్రీకాకుళం జిల్లా పలాసకు చెందిన లక్ష్మణ కేసులో నిందితుడైన అదే జిల్లా నందిగామ మండలం ముండ్రాయవలసకు చెందిన బుడ్డా మల్లేశును పోలీసులు గురువారం అరెస్టు చేశారు.

**BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS :: GUNTUR**
**Dispute No.33 / 2024**

Between:
M/s. Margadarsi Chit Fund Pvt.Ltd., Market Centre, Guntur. ...... Disputant
And
Mrs.K.Leela and Others .....Opponents

**To**
**OPP. NO.2:** MR. VANTARI KISHORE BABU,S/O.V.RAMAIAH, A/A.39 YRS, RES:D.NO.43-28-9, K.L.RAO ROAD, SINGH NAGAR, VIJAYAWADA, KRISHNA DIST-520 008.
**OPP.NO.5:** MR.DINTAKURTHI SRI RAM BABU, S/O.D.VENKATESWARA RAO A/A.51 YRS,RES:D.NO.22-113, YANAMALAKUDURU, VIJAYAWADA, KRISHNA DIST-520 011.

Please take notice that the above dispute is filed against Opponents 2 & 5 for Recovery of Rs.3,10,535/- (Rupees Three Lakhs Ten Thousand Five Hundered and Thirty Five Only) and the same is posted to Dt. 10-06-2025 for the appearance of you before the Deputy Registrar of Chits O/o District Registrar, Guntur at 10:30 a.m. If you fail to attend the office of Deputy Registrar of Chits on that day the matter will be heard and decided exparte basis on the material available.

(By order of the Deputy Registrar of Chits)
**Foreman / Branch Senior Manager,**
**Margadarsi Chit Fund Pvt, Ltd.,**
**Market Centre, Guntur.**

**BEFORE THE HON'BLE SPL. COURT UNDER THE AP PROTECTION OF DEPOSITERS OF FINANCIAL ESTABLISHMENTS ACT, 1999 CUM PRL. DISTRICT AND SESSIONS JUDGE :: GUNTUR**
**Crimp.No.913/2024 IN CC No. 11/2021**
**(Cr.No.89/12 Ongole 1st Town P.S)**

Between:
Sri. Pedamallu Krishna Kalyan....Petitioner / Auction purchaser / 3rd party
And
Competent Authority Addl. Driector General of Police CBCI, Govt. of AP and 38 Others. ....Respondents

**To,**
**R-13:** Munaf Shaik Abdul S/o. Saheb Shaik Mohammad, R/o. Door No.31-17-16A, 1, Sri Sai Residency, Block-A, Floor-3, Kumbarao Residency, Machavaram, Vijayawada City, Krishna Dist.

ఇందలి పై నెంబర్ కేసులోని 13వ రెస్పాండెంటు అయిన మీకు కోర్టు నుండి నోటిసులు పంపినను మీరు తీసుకొనకుండా కావలెనని కాలయాపన చేయుచున్నందున ఈ వార్తా పత్రిక ద్వారా ఈ కేసు వాయిదా విషయం మీకు తెలియజేయమని శ్రీ కోర్టు వారు జారీ చేసిన ఉత్తర్వులు ప్రకారం 10-06-2025వ తేదీన మీరు గాని లేదా మీ ప్లీడర్ గారి ద్వారా గాని కోర్టు ఎదుట ఉ.గం10.30ని.లకు హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకోగలరు. లేని యెడల సదరు కేసు లోని పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 10-06-2025

**పి. రాజారావు,**
**పిటిషనర్ తరుపున న్యాయవాది, గుంటూరు,**
**సెల్: 9985569554, 9490187849**

## పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి

**ప్రజాశక్తి-మొవ్వ** : ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్నం భోజన కార్మికులకు నాలుగు నెలలుగా బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్నారని సిఐటియు మండల అధ్యక్ష, కార్యదర్శి డి రాజారత్నం, కాకి రాజశేఖర్ అన్నారు. మొవ్వలో గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులు అప్పులు చేసి ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థులకు పౌష్టిక మైన ఆహారం అందిస్తే నాలుగు నెలల నుంచి బిల్లులు, జీతాలు సకాలంలో రాక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నా రన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మధ్యాహ్నం భోజనం పథకానికి పేర్లు అయితే మార్పిడి చేశారు గాని కష్టపడి పనిచేస్తున్న కార్మికులకు జీతాలు బిల్లులు చెల్లించడంలో అలసత్వంప్రదర్శిస్తున్నారన్నారు. వెంటనే మధ్యాహ్నం భోజనం కార్మికులకు రావాల్సిన పెండింగ్ వేతనాలు బిల్లులు విడుదల చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో పెదముత్తేవి రాణి, ఎస్తేరు రాణి పాల్గొన్నారు.

## తాగునీటి పథకం ప్రారంభం

**ప్రజాశక్తి-గుడ్లవల్లేరు** : సింగలూరు గ్రామానికి తాగునీటిని అందించేందుకు బోర్లను ఏర్పాటు చేసి కృషి చేస్తున్న ప్రముఖ సంఘ సేవకుడు డాక్టర్ శ్యామ్‌కుమార్ అపరభగీరథుడని గ్రామ సర్పంచి కాలిశెట్టి అర్జునరావు కొనియాడారు. గుడ్లవల్లేరు మండలం చంద్రాల శివారు సింగలూరు గ్రామ పంచాయితీ మంచినీటి పథకానికి తాగునీటిని అందించేందుకు గురు వారం బోర్లను ఏర్పాటు చేసేందకు డాక్టర్ శ్యామ్‌కుమార్, సరస్వతి దంపతులు పూజా కార్యక్రమాన్ని నిర్వహించి పనులను ప్రారంభించారు. ఒక గ్రామాన్ని అభివద్ధి చేసుకోవాలంటే డాక్టర్ బండారు వంటివారు ప్రతి ఒక్క గ్రామానికి అవసరమని సర్పంచి పేర్కొన్నారు. అలాంటి అభివద్ధి కార్యక్రమాలు సింగలూరుకు అందించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. గ్రామ కార్యదర్శి చాపరాల రాజేష్, గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజ్ సూపరిం టెండెంట్ గద్దె సోమరాజు, ఉద్దంటి శివనాగ మల్లేశ్వం రావు, కోటా పైడేశ్వరరావు పాల్గొన్నారు.

## అన్నసమారాధన

**ప్రజాశక్తి-ఘంటసాల** : ఘంటసాల మండల పరిధిలోని శ్రీకాకుళం గ్రామంలో హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని కూటమి నేతలు ఆలయ కమిటీ సభ్యులు గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత నాయకులు, ఎంపీటీసీ తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా), కూటమి నేతలు కటారి తాతయ్యా, కొండవీటి కోటి, కొండవీటి కష్ణమూర్తి పాల్గొన్నారు.

# ఆశ వర్కర్ల కుటుంబాలను ఆదుకోవాలి

**ప్రజాశక్తి-పమిడిముక్కల** : ఇటీవల ప్రమాదంలో మరణించిన ఆశ వర్కర్లు దుర్గ, విజయలక్ష్మిల కుటుం బాలను ఆదుకోవాలని కృష్ణాజిల్లా ఆశా వర్కర్ల సంఘం అధ్యక్షురాలు ధనశ్రీ కోరారు. గురువారం పమిడి ముక్కల మండలంలోని వీరంకిలాకు బంగ్లా వద్ద జరిగిన సంతాప సభలో ఆమె మాట్లాడారు. ఆశ వర్కర్లు మచిలీపట్నం సమావేశానికి వెళుతూ ప్రమాదంలో మృతిచెందడం బాధాకరమని అన్నారు. వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గంగాద ?రరావు, సిఐటియు నాయకులు కళ్ళ వెంకటేశ్వరరావు, శివ నాగేంద్ర, ఆశ వర్కర్ల యూనియన్ నాయకులు డొక్కు కోమలి, స్వరూప, హేమలత రజనీకుమారి పెద్దలు పాల్గొన్నారు.

మృతిచెందిన ఆశ వర్కర్లకు నివాళులర్పిస్తున్న దృశ్యం

# వెంకటేశ్వరరావుకు ఘన నివాళి

**ప్రజాశక్తి-పామర్రు** : తన గెలుపునకు కృషి చేసిన ప్రతి కార్యకర్తకు ఆపద సమయంలో అండగా నిలుస్తానని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అన్నారు. గురువారం పామర్రు మండలం టిడిపి కార్యదర్శి ఈడే నాని తండ్రి ఈడే వెంకటేశ్వరరావు పెద్దకర్మ కార్యక్రమంలో ఆయన పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్యకర్తల శ్రమ ఫలితంగానే తాను 30 వేలకు పైగా ఓట్లతో గెలిచి నేడు నియోజకవర్గ ప్రతినిధిగా చట్టసభల్లో ఉన్నానని అన్నారు. వారి కష్టానికి ప్రతిగా ఏ ఆపద వచ్చినా తాను ముందుండి వారిని అన్ని విధాల ఆదుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పామరు నియోజకవర్గ ఇన్చార్జి తాడిశెట్టి నరేష్, మండల టిడిపి అధ్యక్షుడు కుదరవల్లి ప్రవీణ్, సీనియర్ నాయకుడుగంటయ్య పాల్గొన్నారు.

అనంతరం హనుమన్ జయంతి సందర్భంగా ఉంద్రపూడి-పోలవరం అడ్డరోడ్డు వద్ద వేంచేసి ఉన్న శ్రీ వీరాంజనేయ దేవస్థానంలో జరిగిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. ఆలయ కార్యదర్శి పివిఎన్వి ప్రసాదరావు ఎమ్మెల్యేకు దశ్శాలువా కప్పి సన్మానించి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది,బోర్డు సభ్యులు పాల్గొన్నారు.



వెంకటేశ్వర చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వర్ల

ముదునూరులో మానవహారంలో పాల్గొన్న ఉద్యోగులు

## యోగాపై అవగాహన

**ప్రజాశక్తి-ఉయ్యూరు** : జూన్ 21 నేషనల్ యోగా డే పురస్కరించుకుని ప్రభుత్వ ఆదేనుసారం మండలంలో ప్రజలకు యోగాపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఎంపీడీవో జీఎస్వీ శేషగిరిరావు అన్నారు. ముదునూరులో గురువారం పర్యటించి యోగాపై అవగాహన కార్యక్ర మం నిర్వహించి గ్రామ ప్రధాన కూడలిలో మానవ హారం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా గ్రామ సచివాలయంలో యోగా రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఎంపీడీవో పరిశీలిం చారు. సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## శ్మశాన వాటికకు భూమి కేటాయించాలని వినతి

**ప్రజాశక్తి -నాగాయలంక** : మండలంలోని టి.కొత్తపాలెం గ్రామంలో క్రైస్తవులకు శ్మశాన వాటికను మంజూరు చేయాలని కె.నరసింహారావు,ఎ.గోపీ, బి.సురేష్, ఎ.ఏసురాజు తదితరులు గురువారం కార్యాలయంలో తహశీల్దార్ ఎం.హరనాథ్‌కి వినతి పత్రాన్ని అందచేశారు. దశాబ్దాలుగా గ్రామంలో శ్మశాన భూమి లేక నానా అవస్థలు పడుతున్నామని ఆ పత్రంలో పేర్కొన్నారు.

వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

## వేటూరికు ఘన నివాళి

**ప్రజాశక్తి-అవనిగడ్డ** : సినీ గేయ రచయిత వేటూరి సుందర రామ్మూర్తి వర్ధంతిని అవనిగడ్డ గాంధీ క్షేత్రం వద్ద ఘనంగా నిర్వహించారు. గురువారం వేటూరి సుందర మూర్తి చిత్రపటానికి జనసేన సీనియర్ నాయకులు అన్నపరెడ్డి వెంకట స్వామి పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దివిసీమ లలిత కళా సమితి ప్రధాన కార్యదర్శి కూనప రెడ్డి చంద్రశేఖర్, జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు రాజనాల వీరబాబు, కర్ర సాము, అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సింహాద్రి పవన్ తదితరులు పాల్గొనగా గాంధీ క్షేత్రం ఈశ్వర్ డాన్స్ అకాడమీ సంగీత నత్య సాహస విద్య అభ్యాసకులు తమ ప్రదర్శన ద్వారా నివాళులర్పించారు. అదేవిధంగా టిడిపి మండల పార్టీ కార్యాలయం వద్ద మండల పార్టీ అధ్యక్షులు యా సం చిట్టిబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వేటూరి చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గుగ్గిలం శ్యామ్ కుమార్, అడపా వెంకటేశ్వరరావు, దాసినేని సాంబయ్య, కొండవీటి మధు, బర్రంకుల శ్రీనివాసరావు, పాల్గొన్నారు

వేటూరి చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

## విరాళం అందజేత

**ప్రజాశక్తి-కంకిపాడు** : పెనమలూరు మండలం వణుకూరు గ్రామంలో నిర్వహిస్తున్న హనుమాన్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నసమారాదన కార్యక్రమానికి పది వేల రూపాయల విరాళాన్ని పెనమలూరు నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త దేవభక్తుని చక్రవర్తి గురువారం అందించారు. ఈ మొత్తాన్ని వణుకూరు గ్రామ వైసిపి నాయకులు ఆలయ కమిటీ వారికి అందజేశారు.

జీలుగ విత్తనాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

## సబ్సిడీపై జీలుగ విత్తనాలు పంపిణీ

**ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్** : మచిలీపట్టణం మండలం ఆరేసేపల్లి పంచాయతీలోని చిట్టిపాలెం గ్రామం లో గురువారం రైతులకు భూ సారం పెంచుకోవడానికి శాతం50 శాతం సబ్సిడీ తో జీలుగ విత్తనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు అధ్య క్షుడు గోపుసత్యనారాయణ,మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ కుంచె దుర్గాప్రసాద్ ,మండల పార్టీ అధ్యక్ష్యులు కాగిత వెంకటేశ్వర రావు, క్లస్టర్ ఇంచార్జిలు లంకె శేషగిరి, తలారి సోమశేఖర్ పాల్గొన్నారు.

## టిడిపి బలోపేతానికి మరింత కృషి చేయాలి

**ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్** : నూతనంగా ఎన్నికైన తెలుగుదేశం పార్టీ నగర కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు పార్టీ పట్టిష్టత కోసం అందరిని కలుపుకుంటూ తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేయాలనీ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్, గొర్రెపాటి గోపీచంద్ అన్నారు. తెలుగుదేశం పార్టీ మచిలీపట్నం నగర కార్పొరేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన లోగిశెట్టి వెంకటస్వామి, బచ్చుల అనిల్ కుమార్‌లు గురువారం మచిలీపట్నం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సీనియర్ నేతలను కలిసి కతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా గొర్రెపాటి గోపీచంద్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన సభ్యులు నగరంలోని 50 డివిజన్లను అనుసంధానం చేసుకుంటూ, అందరినీ కలుపుకుంటూ ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, చిన్నం శివనాగేశ్వరరావు, పి. వి. ఫణి కుమార్, శరత్ పాల్గొన్నారు.

## జనసేన నాయకులు నాగరాజు కన్నుమూత

**ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్**

కుంచనపల్లి గ్రామానికి చెందిన జనసేన గ్రామ ఉపాధ్యక్షులు మారుమాక నాగరాజు (42) గురువారం తెల్లవారుజామున గుంటూరులోని గవర్నమెంట్ ఆసుపత్రిలో అనారోగ్యంతో కన్నుమూశారు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. నాగరాజు మృతి వార్త తెలుసుకున్న జనసేన పార్టీ తాడేపల్లి మండల అధ్యక్షులు సామల నాగేశ్వరరావు, జనసేన గ్రామ అధ్యక్షులు మేకల రాజా, నాయకులు బొడ్డు మహేంద్ర, కొవ్వూరు సురేష్ తదితరులు నాగరాజు భౌతిక కాయాన్ని సందర్శించి, నివాళులర్పించారు. మట్టి ఖర్చులు నిమిత్తం కుటుంబ సభ్యులకు పదివేల రూపాయలను నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా జనసేన మండల అధ్యక్షులు సామల నాగేశ్వరరావు మాట్లాడుతూ నాగరాజు మృతి గ్రామ పార్టీకి తీరని లోటని అన్నారు.

నాగరాజు కుటుంబసభ్యులకు సాయం అందజేస్తున్న జనసేన నాయకులు

## మజ్జిగ, పులిహోర పంపిణీ

**ప్రజాశక్తి-మైలవరం:** మండలంలోని వెల్వడం లక్కిరెడ్డి పాపులమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1987-92 వరకు 6 నుండి 10వ తరగతి వరకు చదువుకున్న పూర్వవిద్యార్థుల సంఘం సకారంతో గురువారం వెల్వడం మెయిన్ సెంటర్ కచేరి చావిడి వద్ద నిర్వహిస్తున్న ఉచిత చలివేంద్రం వద్ద హనుమ జయంతిని పురస్కరించుకొని మజ్జిగ, పులిహోర పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని పూర్వ విద్యార్థుల సంఘం నాయకులు ఇండియా రెడ్ క్రాస్ సొసైటీ మైలవరం సబ్ బ్రాంచ్ సెక్రటరీ, గూడూరు నాగిరెడ్డి ప్రారంభించారు. బొగ్గుల వెంకటేశ్వర రెడ్డి జ్ఞాపకార్థం కృష్ణవేణి (యుఎస్ఎ) సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నాగిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం నాయకులు ఆవుల శ్రీను, వేముల సూరయ్య, గూడూరు మురళీకృష్ణారెడ్డి, గూడూరు వేణుమాధవ్ రెడ్డి, సాంబయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎంపి ప్రకటన పట్ల హర్షం

**ప్రజాశక్తి-వన్‌టౌన్:** విజయా పాల ఫ్యాక్టరీలో మరుపిళ్ల చిట్టి విగ్రహం ఏర్పాటు చేయిస్తానని పశ్చిమ నియోజకవర్గ పరిధిలో జరిగిన మినీ మహానాడులో ఎంపి కేశినేని శివనాథ్ హామీ ఇవ్వడం పట్ల నగరాల కులస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు 51వ డివిజన్ కార్యాలయంలో గురువారం నాయకులు మీడియాతో మాట్లాడారు. నగరాల సామాజిక వర్గానికి చెందిన మాజీ శాసనసభ్యులు సర్దార్ మరుపిళ్ల చిట్టి విజయ పాల ఫ్యాక్టరీ నిర్మాణానికి తన సొంత స్థలాన్ని కేటాయించి పాల ఫ్యాక్టరీ నిర్మాణంలో తన పూర్తి సహకారం అందించారన్నారు. చిట్టి విగ్రహం ఏర్పాటుపై మినీ మహానాడు వేదికగా ఎంపి చేసిన తీర్మానానికి నగరాల కులస్తులు హర్షం తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి నగరాల సాధికార సమితి కన్వీనర్ మరుపిళ్ళా తిరుమలేష్, జిల్లా ఉపాధ్యక్షులు సుకాసి కిరణ్ కుమార్, జిల్లా అధికార ప్రతినిధి బెవర సాయిసుధాకర్, 51వ డివిజన్ మాజీ అధ్యక్షులు ఈది నాగేశ్వరావు, తెలుగు యువత నాయకులు పైలా సతీష్ పాల్గొన్నారు.

## దుర్గగుడి అర్చకులతో ఇఒ సమావేశం

**ప్రజాశక్తి-వన్‌టౌన్:** దుర్గగుడిలో వైదిక కార్యక్రమాలు మరింత వైభవంగా జరిపించడం, నిత్య పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించడం, ఆషాఢ, శ్రావణ మాసములలో ఏర్పాట్లు తదితర విషయాలుపై ఆలయ కార్యనిర్వహణాధికారి వి.కె.శీనానాయక్ గురువారం దేవస్థానం వైదిక కమిటీ, ప్రధాన అర్చకులు, వేద పండితులతో సమావేశం నిర్వహించారు. ఇటీవల దేవదాయ శాఖ కార్యదర్శి, కమిషనర్ నిర్వహించిన సమావేశంలో నిర్దేశం చేసిన అంశాలను వైదిక సభ్యులకు వివరించారు. ప్రతీ పౌర్ణమి రోజున శ్రీ కనకదుర్గ అమ్మవారు స్వర్ణ కవచంతో యాత్రికులకు దర్శమిస్తుండగా ఇక నుండి స్వర్ణ కవచం, వజ్ర కిరీటంతో దర్శనమిచ్చేలా ఏర్పాటు చేయాలని, ఆలయానికి వచ్చిన ప్రతీ భక్తునికి అమ్మవారి కుంకుమ అందేలా చూడటం, ఆర్జిత సేవలు సమయానికి ప్రారంభించడం, నివేదనలు ఆగమ శాస్త్రం ప్రకారం జరగటం, కొత్త సేవలు ప్రారంభించడానికి శాస్త్రప్రమాణాలు తెలియజేయాలని కార్యనిర్వహణాధికారి కోరారు. దేవతామూర్తుల అలంకరణ, వస్త్రాలు వైభవంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు దుర్గా ప్రసాద్, మల్లేశ్వరశాస్త్రి, సుందరం బాబు, ఉప ప్రధాన అర్చకులు శంకర శాండిల్య, కోట రవి కుమార్, ముఖ్య అర్చకులు ఆర్.శ్రీనివాసశాస్త్రి, ఏఈవోలు పి.చంద్రశేఖర్, ఎన్.రమేష్ బాబు, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

అర్చకులతో మాట్లాడుతున్న ఇఒ శీనానాయక్

# దేవి శ్రేష్ఠ గోల్డ్, డైమండ్స్ షోరూమ్ ప్రారంభం

**ప్రజాశక్తి-విజయవాడ అర్బన్**

నాణ్యమైన వజ్రా భరణాలతో దేవి శ్రేష్ఠ గోల్డ్ అండ్ డైమండ్స్ తన నూతన షోరూమ్‌ను సినీ నటి నిధి అగర్వాల్ గురువారం ప్రారంభించారు. విజయవాడ జైహింద్ కాంప్లెక్స్‌లో నూతనంగా ఏర్పాటైన షోరూమ్‌ను దేవి శ్రేష్ఠ గోల్డ్ అండ్ ఫైనాన్స్ డైమండ్స్ నిర్వాహకులు వంకదారు జగదీష్, వంకదారు సుధాకర్, బోడ్డు మురళీ కృష్ణ, మడుపల్లి అనీష్, టీడీపి యువ నాయకులు బోండా రవితేజతో కలసి ఆమె లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం నిధిఅగర్వాల్ షోరూమ్‌ను సందర్శించి తనకు నచ్చిన వజ్ర భరణాన్ని ధరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆభరణం అందాన్ని మరింత పెంచుతుందని, ఇప్పుడు ప్రతి ఒక్కరు ఆభరణాలను తమకు కావాల్సిన డిజైన్‌లో చేయించుకుంటున్నారనీ అన్నారు. డైమండ్ వినియోగం చాలా పెరిగిందని, కొనుగోలుదారుల ఆలోచనలకు అనుగుణంగా విభిన్నమైన డిజైన్స్‌ను దేవి శ్రేష్ఠ గోల్డెన్ డైమండ్స్ అందిస్తుందని చెప్పారు. టిడిపి యువ నాయకులు బోండా రవితేజ మాట్లాడుతూ విజయవాడ నగరం బంగారు వ్యాపారానికి పెట్టింది పేరు అని చెప్పారు. నగరంలో అధునాతన మోడల్స్‌తో దేవి శ్రేష్ఠ గోల్డ్ అండ్ డైమండ్స్‌ను ప్రారంభించడం అభినందనీయం అన్నారు. అందరికీ అందుబాటు ధరల్లో నాణ్యమైన బంగారు వజ్ర ఆభరణాలను వారు అందిస్తున్నారని, ఈ అవకాశాన్ని ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం షోరూమ్ నిర్వాహకులు మాట్లాడుతూ విభిన్నమైన డిజైన్స్‌తో దేవి శ్రేష్ఠ గోల్డ్ అండ్ డైమండ్స్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కొనుగోలుదారుల ఆలోచనలకు అనుగుణంగా ఆభరణాలను విభిన్నమైన డిజైన్స్‌తో అందించడం తమ ప్రత్యేకతన్నారు.

మాట్లాడుతున్న సినీ నటి నిధి అగర్వాల్

# క్లాస్‌మేట్ 'ఎడ్యుగేమ్స్ ఇన్ఫినిటీ' ప్రారంభం

**ప్రజాశక్తి-ఎడ్యుకేషన్:** విద్యార్థుల్లో పదునైన ఆలోచనలు రేకెత్తించడమే లక్ష్యంగా గ్రాండ్ మాస్టర్స్ ప్రజ్ఞానంద, వైశాలి భాగస్వామ్యంతో ప్రముఖ నోటుబుక్, స్టేషనరీ బ్రాండ్ క్లాస్‌మేట్ 'ఎడ్యుగేమ్స్ ఇన్ఫినిటీ'ని ప్రారంభించింది అని సంస్థ సిఈవో వికాస్ గుప్తా తెలిపారు. నగరంలోని ఓ హోటల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఈనెల 24వ తేదీ నుంచి 30 నగరాలలో దీని కోసం ప్రచారం చేయనునామాని తెలిపారు. ఈ పోటీలో పాల్గొనే వారు హాంగ్‌కాంగ్ డిస్నీల్యాండ్ సందర్శించే అవకాశంతో పాటు ప్రతిరోజూ వీఆర్ హెడ్‌సెట్‌తో సహా ఎన్నో ఉత్తేజకరమైన బహుమతులు గెలుచుకునే అవకాశం ఉందన్నారు. విద్యార్థులు ప్రతి రోజు ప్రపంచ ప్రఖ్యాత చెస్ గ్రాండ్ మాస్టర్లతో కలిసి ఎడ్యుగేమ్స్ ఇన్ఫినిటీ ఆడవచ్చన్నారు. క్లాస్‌మేట్ నోటుబుక్స్‌లోని ప్రజాదరణ పొందిన చివరి పేజీ పజిల్స్ ఆధారంగా ఆడవచ్చు అని తెలిపారు. దీని కోసం వినూత్న గేమిఫైడ్ నోటుబుక్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ నోటుబుక్ చివరి పేజీ పజిల్స్‌ను ఆధునికంగా మార్చి, ఇంటరాక్టివ్ గేమ్స్‌గా తీర్చిదిద్దారని, ప్రతి రోజు విద్యార్థులు చివరి పేజీని స్కాన్ చేసి కొత్త గేమ్ ఆడవచ్చని చెప్పారు.

## సుజనాచౌదరికి పరామర్శ

**ప్రజాశక్తి-వన్‌టౌన్:** ఎమ్మెల్యే సుజనా చౌదరిని మాజీ టీడీపీ కార్పొరేటర్, ఎన్టీఆర్ జిల్లా మీడియా కోఆర్డినేటర్ యేదుపాటి రామయ్య, టీడీపీ నేతలతో కలిసి బుధవారం పరామర్శించారు. ఇటీవల లండన్ పర్యటనలో గాయపడిన సుజనాచౌదరి కుడి భుజానికి శస్త్ర చికిత్స జరగడంతో వైద్యుల సూచనల మేరకు ఆయన విశ్రాంతి తీసుకుంటున్నారు. హైదరాబాదులోని ఎమ్మెల్యే నివాసంలో గురువారం టిడిపి నేతలు పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు నెలకుర్తి వెంకట్రావు, మైనంపాటి రమేష్, మంగళపురి మహేష్, పచ్చవ మల్లికార్జున, గాండ్లపర్తి బ్రహ్మారెడ్డి, యలమంచిలి ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మామిడి రసం పంపిణీ

**ప్రజాశక్తి-జగ్గయ్యపేట:** పట్టణంలోని శ్రీ వాసవి సేవా సమితి ఎన్టీఆర్ జిల్లా ఆధ్వర్యంలో వంద రోజుల చలివేంద్రంలో భాగంగా గురువారం ధాత కొంకిమళ్ళ వెంకటనారాయణ, లీలకుమారి దంపతుల పెళ్లిరోజు సందర్భంగా మాంగో జ్యూస్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి సేవా సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాకరపర్తి సోమేశ్వరరావు, జిల్లా గౌరవ అధ్యక్షుడు పేరూరి నరసింహారావు పాల్గొన్నారు.

## విత్తన దుకాణాల్లో తనిఖీలు

**ప్రజాశక్తి-విస్సన్నపేట:** విసన్నపేట మండలంలోని విత్తనాల దుకాణాల్లో సహాయ వ్యవసాయ సంచాలకులు కే.శశికళ మరియు మండల వ్యవసాయ అధికారి జి.రాజ్యలక్ష్మి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.విత్తనాల దుకాణం లోని విత్తనాల నిల్వలు, లైసెన్సులు, రిజిస్టర్లు, రసీదు పుస్తకాలు మరియు కంపెనీల పీసీ ఫామ్‌లు తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏడిఏ శశికళ మాట్లాడుతూ ఎమ్మార్పీ రేట్లకే విత్తనాలు అమ్మాలని, స్టాక్ బోర్డు పై రేట్లు ప్రతి రోజు రాయాలని, విత్తనాలు కొనుగోలు చేసే ప్రతి రైతుకి బిల్లు తప్పనిసరిగా ఇవ్వాలని దుకాణదారులకు తెలిపారు.

## 'ఎండియు వాహనాల నిలిపివేత తగదు'

**ప్రజాశక్తి-వన్‌టౌన్:** రేషన్ పంపిణీ వాహనాలను నిలిపేస్తూ కూటమి ప్రభుత్వం నిర్ణయించడం వల్ల లబ్ధిదారులకు ఇబ్బందులు తప్పవని రాష్ట్ర వైసిపి మైనారిటీ కార్యదర్శి బాజీ బాబా బుధవారం తెలిపారు. ఏడాదిలోనే లక్షా డెబ్బై వేల కోట్లు అప్పు చేసిన కూటమి సర్కార్ సూపర్ సిక్స్ వంటి సంక్షేమ పథకాలను అమలు చేయలేదన్నారు. 24 గంటలు మద్యం దుకాణాలు తెరిచి ఉంటున్నాయని, ఇంటింటికీ మందు డెలివరీ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తుపాన్లు, వరదలు వచ్చినప్పుడు రేషన్‌తో పాటు ఎన్నో నిత్యావసర వస్తువులు ఎండియు వాహనాల ద్వారా పంపిణీ చేశారన్నారు. కేవలం వైసిపి పథకమనే వీటిని ఆస్తున్నారని మండిపడ్డారు.

# గణితంపై అవగాహన

**ప్రజాశక్తి-మైలవరం:** వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా స్థానిక శాఖ గ్రంథాలయంలో గురువారం విద్యార్థిని విద్యార్థులకు రిటైర్డ్ ఉపాధ్యాయులు టి సురేష్ బాబు గణిత శాస్త్రంలో కొలమానం, ధైర్ఘ్య మానం అనే అంశాల గురించి వివరించారు. గణిత శాస్త్రంలో జ్యామితి బిందువులు, రేఖలు, కోణాలు, వాటి కొలతల గురించి వివరించారు. జనరల్ నాలెడ్జ్ గురించి తెలిపారు. కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

**జగ్గయ్యపేట:** పట్టణంలోని గ్రేడ్-1 శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన తరగతులు లో భాగంగా గురువారం మొదటిగా విద్యార్థులచే పుస్తక పఠనం చేయించారు. వారికి వచ్చిన కథలను చెప్పించారు. గ్రంథాలయ అధికారి పాలేటి ప్రభ మన మహిళ మొదటి రాష్ట్రపతి శ్రీమతి ప్రతిభా పాటిల్ గురించి చదివి వినిపించారు. అనంతరం గణిత ఉపాధ్యాయులు సీతారాం రిలేషన్స్ రీజనింగ్ నేర్పించారు.

## శివాలయానికి విరాళం

**ప్రజాశక్తి-జగ్గయ్యపేట:** పట్టణ సమీపంలోని పాలేటివొడ్డున గల మఠం శివాలయం పునర్నిర్మాణమునకు జగ్గయ్యపేట లో గాయత్రి ఆశ్రమ వ్యవస్థాపకులు చిట్టా లక్ష్మీ నరసింహ శాస్త్రి మఠంశివాలయం పునర్నిర్మాణము పూర్తయ్యే వరకు వారి సహాయ సహకారలు తమ వంతుగా అందిస్తానని మాట ఇస్తూ దేవాలయం ఆలయ కమిటీ సభ్యులకు 1,01,116 రూపాయలు విరాళంగా అందజేశారు.

# ఉద్యోగమే చివరి అవకాశం కాదు

- కెయు ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ప్రోగ్రాంలో ఎంపి బాలశౌరి

మాట్లాడుతున్న పార్లమెంట్ సభ్యులు బాలశౌరి

**ప్రజాశక్తి-మచిలీపట్నరూరల్ :** విద్యార్ధికి ఉద్యోగమే చివరి అవకాశం కాదు అని రెడ్ బస్ వ్యవస్థాపకుడు ఫణీంద్ర శర్మ, రెడ్డి లాబ్స్ వ్యవస్థాపకులు అంజిరెడ్డి లాంటి వారిని ఆదర్శంగా తీసుకుని మరింత ఎత్తుకు ఎదగాలని పార్లమెంట్ సభ్యులు బాలశౌరి పేర్కొన్నారు. గురువారం కష్ణా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ అచివర్స్ డే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండగకు ఇంటికి వెళ్లేందుకు బస్ టికెట్ దొరకలేదని, తనకు లాగా మరొకరు ఇబ్బంది పడకూడదని ఐదు లక్షల రూపాయలతో రెడ్ బస్ సంస్థను స్థాపించి ఎనిమిది వందల కోట్ల కు ఆ సంస్థను విక్రయించిన ఫణీంద్ర శర్మ ను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఐడిపిఎల్ సంస్థలో చిన్న ఉద్యోగం చేసుకునే అంజి రెడ్డి ఆ ఉద్యోగం తో సంతప్తి చెందక రెడ్డి లాబ్స్ ఫార్మా కంపెనీ స్థాపించి వేలకోట్ల టర్నోవర్ సాధిస్తున్నారని ఆయనను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. విజయాలు ఒక రోజులో రావు అని, పట్టుదల, క్రమశిక్షణ తో సాధించ వచ్చని చెప్పారు. కృష్ణా విశ్వవిద్యాలయం లో అథ్లెటిక్ ట్రాక్, ఇండోర్ స్టేడియం, స్విమ్మింగ్ పూల్, టెన్నిస్ కోర్టు నిర్మాణం కోరుతూ కేంద్ర ప్రభుత్వం కు ప్రతిపాదనలు పంపామని, వాటి సాధనకు కషి చేస్తానని సభా ముఖంగా ప్రకటించారు.జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఆర్ గంగాధరరావు మాట్లాడుతూ చిన్న కుటుంబంలో జన్మించిన తాను విద్యను నమ్ముకునే ఈ స్థాయికి చేరుకోవడం జరిగిందన్నారు.

కృష్ణా విశ్వవిద్యా లయం ఉపకులపతి ఆచార్య కె రాంజీ ప్రారంభోపన్యాసం చేస్తూ రెండున్నర లక్షల నుండి నాలుగు లక్షల ప్యాకేజీ తో ఉద్యోగాలు సాధించడం అభినందనీయమన్నారు. వ్యక్తిగత నైపుణ్యం పెంచుకుంటే మరిన్ని అవకాశాలు లభిస్తాయని అన్నారు.రిజిస్ట్రార్ ఆచార్య ఎన్ ఉష అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డి సి ఎం ఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ సెల్ డైరెక్టర్ ఆచార్య వై కే సుందర కష్ణ, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ విభాగం సమన్వయకర్త డాక్టర్ కిషోర్, పలు విభాగాల ఆచార్యులు,సహాయ ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఉద్యోగాలు పొందిన విద్యార్థుల తల్లిదండ్రులకు సత్కారం చేసి వారి చేతులు మీదుగా నియామక పత్రాలు అందజేశారు.

## కెవిలో 11వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకారం

**ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ :** పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ మచిలీపట్నంలో 11వ తరగతి అభ్య సించడానికి అర్హులైన రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలలో చదివిన, సిబిఎస్ఇ, ఐసిఎస్ఇ విధానం లో చదివిన విద్యార్థుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపల్ శ్రీ మహమ్మద్ ఆసిఫ్ హుస్సేన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలలో సీబీఎస్ఇ, ఐసిఎస్ఇ లో పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఈనెల 24 నుంచి 30వ తేదీ వరకు ఆఫ్లైన్ ద్వారా దరఖాస్తులను చేసుకోవాలన్నారు. అర్హత కలిగిన వారు విద్యాలయ కార్యాలయ పని వేళల్లో సంప్రదించాలని ఆయన కోరారు.

## జాతీయ బాలల పురస్కారాలకు దరఖాస్తులు ఆహ్వానం

**ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) :** రాష్ట్రంలోని వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన 5 నుంచి 18 ఏళ్ల వయసు కలిగిన బాలల నుంచి జాతీయ బాలల పురస్కారాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కృష్ణా జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారిణి ఎం.ఎస్. రాణి తెలిపారు. సామాజిక సేవ, సాంకేతిక పరిజ్ఞానం, పర్యావరణం, ధైర్య సాహసాలు, క్రీడలు, కళలు, సాహిత్యం, సంస్కృతి వంటి అంశాలలో రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన బాలలు జులై 31 తేదీలోపు https://awards.gov.in వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. కేంద్ర కమిటీ ద్వారా ఎంపికైన బాలలకు రాష్ట్రపతి చేతుల మీదుగా బహుమ తితోపాటు జ్ఞాపిక ప్రశంసా పత్రం అందజేస్తారని తెలిపారు.

# సహకార బ్యాంకులు మరింత విస్తరించాలి

- ఎంఎల్ఎ బోడే ప్రసాద్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభి
- కానూరులో కనకమహాలక్ష్మి కోఆపరేటివ్ బ్యాంకు శాఖ ప్రారంభం

కానూరులో కనక మహాలక్ష్మి కో ఆపరేటివ్ బ్యాంక్ శాఖను ప్రారంభోత్సవం సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎంఎల్ఎ బోడే ప్రసాద్

**ప్రజాశక్తి - కంకిపాడు :** సహకార బ్యాంకులు మరింత విస్తరించాలని పెనమలూరు శాసనసభ్యులు బోడే ప్రసాద్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ఆకాంక్షించారు. విశాఖ పట్నంలోని అక్కయ్యపాలెం ప్రధాన కార్యాలయంగా 1999లో ఏర్పాటైన కనకమహాలక్ష్మి కో ఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్ వారు గురువారం కష్ణాజిల్లా పెరుమలూరు మండలంలోని కానూరు ప్రాంతంలో తమ ఖాతాదారులకు సేవలందించేందుకుగాను తమ 34వ శాఖను ప్రారంభించారు. ఎంఎల్ఏ బోడే ప్రసాద్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ముఖ్యఅతిథులుగా పాల్గొని నూతన శాఖను ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంఎల్ఏ బోడే ప్రసాద్ మాట్లాడుతూ సహకార బ్యాంకుల ముఖ్య ఉద్దేశం అన్ని రంగాల వారికి సహకారం అందించడమని, అదేవిధంగా తమ ప్రాంతంలో ఏర్పాటు చేసిన బ్యాంకు నూతన శాఖ ద్వారా చిన్న, మధ్య తరహా ప్రజలతోపాటు ఉన్నత వర్గాల వారికి కూడా తగిన ప్రోత్సాహాన్ని కల్పించాలని బ్యాంకు యాజమాన్యాన్ని కోరారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ మాట్లా డుతూ అన్ని రంగాల ఖాతాదారులకు అనువైన సమయంలో బ్యాంకు సేవలను అందిస్తూ, వారి మన్ననలను పొందుతూ బ్యాంకు అభివద్ధి చెందడం సంతోషకరమ న్నారు. విశిష్ట అతిధిగా హాజరైన నాగార్జున హాస్పటల్స్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కొడాలి జగన్మోహనరావు, ఆత్మీయ అతిథిగా హాజరైన డయాబెటాలిస్ట్ డాక్టర్ వల్లభనేని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దేశ ఆర్థిక అభివద్ధికి సహకార బ్యాంకుల సహకారం ఎంతగానో అవసరమన్నారు. బ్యాంకు చైర్మన్ కొమ్మారెడ్డి రాంబాబు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లోని ప్రముఖ పట్టణ సహకార బ్యాంకులలో ఒకటిగా ఉన్న తమ బ్యాంకు మల్టీ-స్టేట్ హోదాను సాధించే దిశగా ముందుకు సాగుతోందన్నారు. అదే సమయంలో స్మాల్ ఫైనాన్స్ బ్యాంకుగా మారాలనే లక్ష్యంతో ఉన్నామన్నారు. అంతేకాకుండా బహుళ-రాష్ట్ర హోదాను పొందడం, స్మాల్ ఫైనాన్స్ బ్యాంకుగా మార్చడం వంటి తీర్మానాలను బ్యాంకు నిర్వహించిన వార్షిక సర్వసభ్య సమావేశంలో సమర్పించారని, వాటాదారులు ఏకగ్రీవంగా ఆమోదం కూడా తెలిపారని పేర్కొన్నారు. తెలంగాణా రాష్ట్రంలో తమ అడుగుజాడలను విస్తరించడానికి ఆసక్తిగా ఎదురు చూస్తున్నామన్నారు. రెండు రాష్ట్రాల నుంచి ఎన్సిలను పొందిన తర్వాత తమ ధరఖాస్తును రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాకు సమర్పిస్తామని చెప్పారు. ప్రస్తుతం తమ బ్యాంకు రూ.1020 డిపాజిట్లతోనూ, రూ.680 కోట్లు రుణాల మంజూరుతోనూ, రూ.1700 కోట్లు వ్యాపారం ముందుకు సాగుతోందని చెప్పారు. ఖాతాదారుల సహాయ, సహకారాలు కూడా ఇదేవిధంగా కొనసాగితే ఊహించిన లక్ష్యాలను త్వరలోనే చేరుకోగలమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికి ఈ నూతన శాఖతో కలిపి రాష్ట్రవ్యాప్తంగా తొమ్మిది జిల్లాల్లో 34 శాఖలను ప్రారంభించామని తెలిపారు. త్వరలో మరో ఐదు శాఖలను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. బ్యాంకు ముఖ్యకార్య నిర్వాహణాధికారి కె.శ్యామ్ కిషోర్, విజయవాడ రీజనల్ మేనేజరు జాస్తి మురళి, కానూరు శాఖ మేనేజరు పి.నెహ్రూజీ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత డిజిటల్ లెర్నింగ్ ప్రోగ్రాం ప్రారంభం

**ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాబివృద్ధి సంస్థ, ఒరాకిల్ యూనివర్సిటీ సంయుక్తంగా విద్యార్థుల సాంకేతిక అభివృద్ధి కోసం ఉచిత డిజిటల్ లెర్నింగ్ ప్రోగ్రామ్ను ప్రారంభించామని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ గీతాంజలి శర్మ తెలిపారు. ఒరాకిల్ యూనివర్సిటీ డిజిటల్ లెర్నింగ్ ప్రోగ్రామ్ ద్వారా క్లౌడ్ కంప్యూటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డేటా సైన్స్ వంటి అత్యాధునిక సాంకేతిక రంగాల్లోని కోర్సులకు ప్రవేశం కల్పించబడుతుందని అలానే ఫౌండేషన్ కోర్సులపై సర్టిఫికేషన్ పొందవచ్చున్నారు. ఇంజనీరింగ్ విద్యార్థులు వెంటనే కింద తెలిపిన వెబ్ సైట్ లోనమోదు చేసుకోవచ్చున్నారు. https://education.oracle.com/apssdc](https://education.oracle.com/apssdc ప్రధానంగా పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా రూపొందించిన కోర్సులకు ఉచితంగా ప్రవేశం, కోర్సు పూర్తి చేసిన తరువాత ఫౌండేషన్ సర్టిఫికేషన్లు,స్వయంగా నేర్చుకునే విధానం క్లౌడ్ కంప్యూటింగ్, డేటా సైన్స్ వంటి విస్తత రంగాలపై ఈ ప్రోగ్రాం ముఖ్య ఉద్దేశం అన్నారు.

## జూనియర్ కళాశాలలో గెస్ట్ లెక్చరర్ పోస్ట్కు దరఖాస్తులు ఆహ్వానం

**ప్రజాశక్తి-అవనిగడ్డ :** అవనిగడ్డలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఒకేషనల్ ఏ అండ్ టి గ్రూపులో కామర్స్ సబ్జెక్టు విద్యా బోధనకు జస్ట్ ఫ్యాకల్టీ కి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎన్వి నరసింహారావు తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ పోస్ట్కి ఎంకం క్వాలిఫికేషన్లో ద్వితీయ శ్రేణిలో ఉత్తీర్ణులై 50 శాతం మార్కులతో పీజీలో టాక్సియేషన్ సబ్జెక్టు స్పెషలైజేషన్ ఉండాలని తెలిపారు. అర్హత ఉన్నవారు ఈనెల 26వ తారీకు లోపు రెండు సెట్లతో ప్రభుత్వ జూనియర్ కాలేజీలో అందజేయాలన్నారు.

## నిధులు మంజూరుపట్ల హర్షం

**ప్రజాశక్తి-గూడూరు :** గూడూరు మండలం కంకటావ గ్రామ పంచాయతీ కత్తు వానిపాలెం గ్రామం శివారు వెళ్లే యలకుర్రు కాలువ వంతెన మరమ్మతు పనులకు ఎంపీ నిధులు మంజూరు చేసినందుకు గురువారం మచిలీపట్నం ఎంపి వి బాలశౌరి ని గూడూరు జనసేన నాయకులు ఆయన నివాసంలో కలిసి కతజ్ఞతలు తెలిపారు.పెడన నియోజవర్గం ఎమ్మెల్యే కాగిత కష్ణ ప్రసాద్ ఇచ్చిన ఎస్టిమేషన్ లెటర్ ను వల్లభనేని బాలశౌరి కి అందించడం జరిగింది. కొద్ది రోజుల్లోనే పనులు ప్రారంభిస్తామని ఎంపి హామీ ఇచ్చారని వారు తెలిపారు. జనసేన పార్టీ గూడూరు మండలం జనరల్ సెక్రెటరీ శీరం సంతోష్ నాయుడు,బూరగడ్డ భాను పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల హర్షం

**ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** రేషన్ పంపిణీని డీలర్ షాపు ద్వారా పంపిణీ చేయాలని కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై మండల డీలర్స్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి ,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్కు, ఎమ్మెల్యే వెనిగండ్ల రాము చిత్రపటాలకు గురువారం పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల డీలర్స్ సంఘ అధ్యక్షులు వసంతరావు డీలర్ సురేష్, వినోద్ ద్, రహేమ మండల డీలర్సు పాల్గొన్నారు.

యోగాభ్యాసన కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ

## యోగాంధ్ర స్ట్రీట్‌గా బిఆర్‌టిఎస్ రోడ్డు : కలెక్టర్

**ప్రజాశక్తి-విజయవాడ:** విజయవాడలోని బీఆర్‌టీఎస్ రోడ్డులో రోజూ ఉదయం 5.30 గంటల నుంచి 7.30 గంటల వరకు యోగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా గురువారం విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో బీఆర్‌టీఎస్ రోడ్డు-సత్యనారాయణపురం వద్ద ప్రత్యేక యోగాభ్యసన కార్యక్రమం జరిగింది. ఇందులో కలెక్టర్ లక్ష్మీశ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్‌ఎం తదితరులు పాల్గొని యోగాసనాలను సాధన చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ మనిషి జీవన నాణ్యతను పెంచేందుకు, శ్రేయస్సుకు యోగా గొప్ప మార్గమని.. రోజూ యోగాతో శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఇతివృత్తం ఆధారిత యోగా సెషన్లతో పాటు వివిధ పర్యాటక ప్రాంతాల్లోనూ కార్యక్రమాలు నిర్వహించనున్నామన్నారు. ట్రైనర్లు, పౌరుల రిజిస్ట్రేషన్‌కు ఏర్పాటు చేస్తున్నామని.. ఈ నెల రోజుల పాటు యోగాసనాల అభ్యసనతో పాటు ఆసనాల ప్రదర్శన, సూర్య నమస్కార్, ప్రాణాయామ ప్రదర్శన, గ్రూప్ యోగా, ఆర్టిస్టిక్ యోగా.. ఇలా వివిధ విభాగాల్లో పోటీలు కూడా నిర్వహించి, విజేతలకు బహుమతులు ప్రదానం చేయడం జరుగుతుందన్నారు. గ్రామ, మండల, జిల్లాస్థాయిలో జరిగే కార్యక్రమాల్లో ప్రజలు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని.. జీవితాంతం యోగాను ఆచరిస్తూ, ఆచరింపజేస్తూ జీవన ప్రమాణాలను మెరుగుపరచుకోవాలని, ప్రతిఒక్కరూ మరో ముగ్గురిని యోగాచరణ దిశగా ప్రోత్సహించాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.విజయవాడ నగర కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ...యోగా అనేది భారతీయ వారసత్వ, చారిత్రక సంపద అని.. ఈ సంపదను సద్వినియోగం చేసుకొని.. శారీరకంగా, మానసికంగా దఢంగా తయారుకావాలని అన్నారు. యోగా అభ్యసనను ఏ ఒక్క రోజుకో పరిమితం చేయకుండా జీవితాంతం ప్రతిరోజూ యోగాను ఆచరించడం వల్ల కొత్త ఉత్తేజంతో మంచి ఫలితాలు సాధించొచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ సర్వాణి మూర్తి, అదనపు కమిషనర్ డా. డి.చంద్రశేఖర్, చీఫ్ ఇంజనీర్ ఆర్.శ్రీనాథ్ రెడ్డి, ఇన్చార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాలకష్ణ నాయక్, చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, జోనల్ కమిషనర్లు రమ్య కీర్తన, కె.ప్రభుదాస్, కె.షమ్మీ తదితరులు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్ పరిశీలన

**ప్రజాశక్తి-విజయవాడ:** అన్న క్యాంటీన్ లోకి వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని అన్నారు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర గురువారం

గాంధీజీ మహిళా కళాశాల వద్ద గల అన్న క్యాంటీన్ ను పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అక్కడున్న ప్రజలతో స్వయంగా తానే మాట్లాడి ఆహార నాణ్యత, అన్న క్యాంటీన్లో ఉన్న వసతుల పై ప్రజల అభిప్రాయాలు తెలుసుకున్నారు. అన్న కాంటీన్ లో ఆహారం సేవించే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అధికారులు ఆహార నాణ్యత, ఇచ్చే టోకెన్లు, వసతులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు.ప్రతిరోజు నోడల్ ఆఫీసర్లు తమ తమ అన్న క్యాంటీన్ ను పరిశీలించి ఎటువంటి మరమ్మతుల ఉన్నా వెంటనే చేయించాలని. విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల అన్నా క్యాంటీన్లలో ఎటువంటి సమస్య తలెత్తకూడదని. అందుకు అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ సమస్యలను పరిష్కరిస్తూ ఉండాలని అన్నారు.

# పుల్లేటి కాలువ విస్తరణ పనులపై సమీక్ష

## కమిషనర్‌ను కలిసిన ఎంపి కేశినేని, ఎమ్మెల్యే గద్దె

**విజయవాడ:** తూర్పు నియోజకవర్గం అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న పుల్లేటి కాలువ విస్తరణ పనుల గురించి కమిషనర్ ధ్యానచంద్రను ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని), తూర్పు నియోజకవర్గం శాసనసభ సభ్యులు గద్దె రామ్మోహన్ గురువారం కలిశారు. 3వ డివిజన్‌లోని గుణదల పంచాయతీ ఆఫీస్ పోస్టాఫీస్ ఏరియాల్లో ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని), తూర్పు నియోజకవర్గం శాసనసభ సభ్యులు గద్దె రామ్మోహన్ పర్యటించి పుల్లేటి కాలువ సమస్యను పరిశీలించారు. అనంతరం సమస్యను త్వరగా పరిష్కరిచటం కోసం ప్రజాప్రతినిధులు ఇద్దరు నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ లో కమిషనర్ ధ్యానచంద్ర సమావేశం నిర్వహించారు. పుల్లేటి కాలువ డ్రైన్ నిర్మాణం చేపట్టానికి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. అలాగే నగరంలో వీధి వ్యాపారస్తుల సర్వే తో వీధి వ్యాపారస్తుల వివరాలు సేకరిస్తున్నామని, సర్వే పూర్తయిన అనంతరం వారికి గుర్తింపు కార్డులను జారీ చేయనున్నట్లు కమిషనర్ తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో రెడ్ జోన్, గ్రీన్ జోన్, యాంబర్ జోన్‌ను,గుర్తిస్తున్నట్లు వివరించారు. నగరంలో బంగారు కుటుంబాలకు కోసం డివిజన్‌కి ఐదు కుటుంబాలను ఎంపిక చేయాలని ఎంపి కేశినేని శివనాథ్ కమీషనర్ కి సూచించారు. ఈ సమావేశంలో టిడిపి అధికార ప్రతినిధి నాగుల్ మీరా అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్స్) డాక్టర్ డి. చంద్రశేఖర్, చీఫ్

కమిషనర్‌తో చర్చిస్తున్న ఎంపి శివనాథ్, ఎమ్మెల్యే గద్దె

ఇంజనీర్ ఆర్. శ్రీనాథ్ రెడ్డి, చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, ప్రాజెక్ట్ ఆఫీసర్ పి. వెంకటనారాయణ, జాయింట్ డైరెక్టర్ అమృత్ డాక్టర్ లత, డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) జి.సృజన, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి సామ్రాజ్యం, తదితరులు పాల్గొన్నారు.

## కొలికపూడి తీరు అభ్యంతరకరం : స్వామిదాస్

సమావేశంలో మాట్లాడుతున్న నల్లగట్ల స్వామిదాస్

**ప్రజాశక్తి-తిరువూరు**

ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని వైసిపి నియోజకవర్గ ఇన్ ఛార్జ్ నల్లగట్ల స్వామిదాస్ మండిపడ్డారు. తాను అంబేద్కర్ వారసుడిని అని, అయన రాసిన రాజ్యాంగాన్ని చదివి దానికనుగుణంగా నడుచుకుంటున్నానని గొప్పలు చెప్పే ఎమ్మెల్యే తిరువూరు నగర పంచాయ తీ ఛైర్మెన్ ఎన్నికలో దౌర్జన్యంతో, అరాచకాలకు పాల్పడి రాజ్యాంగ స్ఫూర్తికి తూట్లు పొడిచారని ఆరోపించారు. స్థానిక తన ఇంటివద్ద స్వామి దాస్ గురువారం విలేకర్ల సమావేశం నిర్వహించి ప్రశాంతంగా జరగాల్సిన ఛైర్మన్ ఎన్నికలో ఎమ్మెల్యే వ్యవహరించి తీరును ఎండగట్టారు. ఎన్నికల సంఘం ఇచ్చిన ఆదేశాల మేరకు ఛైర్మెన్ ఎన్నికకు వెళుతున్న వైసిపి కౌన్సిలర్లపై ఎమ్మె ల్యే వీధి రౌడీగా మారి తన అనుచరులతో కలిసి దాడులకు, దౌర్జన్యాలకు పాల్పడి అడ్డంకులు సష్టించి తిరువూరులో గతెన్నడూ లేనివిధంగా భయానక వాతావరణం సష్టించారని స్వామి దాస్ ధ్వజమెత్తారు. కొలికపూడి ఎమ్మెల్యేగా అనర్హుడన్నారు. మా వైసిపి కౌన్సిలర్స్ ను ప్రలో భాలకు గురిచేసి కొంతమందిని సంతలో సరు కులాగా కొనుగోలు చేసిన ఎమ్మెల్యే మా కౌన్సి లర్లను తామే కిడ్నాప్ చేశామని తమపై తప్పు డు పిర్యాదులు ఇప్పించి పోలీసులతో అక్రమ కేసులు బనాయించటం అత్యంత దుర్మార్గమ న్నారు. నగర పంచాయతీ ఛైర్మన్ ఎన్నిక విష యంలో ఎమ్మెల్యే చేసిన ఆరోపణలపై తాను బహిరంగ చర్చకు సిద్ధమని స్వామిదాస్ సవాల్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్య క్షులు చలమాల సత్యనారాయణ, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## పెనుగంచిప్రోలు టిడిపి అధ్యక్షునిగా సీతారామయ్య

**ప్రజాశక్తి-వత్సవాయి:** పెనుగంచిప్రోలులో పాత సినిమాలు సెంటర్లోని ఆర్కే ఫంక్షన్ హాల్లో టిడిపి కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రోలు మండల అధ్యక్షుడుగా చింతల సీతారామయ్యని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాల నుంచి టిడిపి అధ్యక్షులుగా ఎన్నికైన వారిని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పార్టీ కండువాలు వేసి సత్కరించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏలూరి గోపాలరావు, వేగినేటి గోపాలకృష్ణ, చుండ్రు లక్ష్మీనరసింహారావు, కర్ల వెంకటనారాయణ, కాకాని శ్రీనివాసరావు, గజ్జి కృష్ణమూర్తి, జిల్లేపల్లి సుధీర్ బాబు, పొన్నం బాలాజీ, కర్ల కోటేశ్వరి పాల్గొన్నారు.

## 'వి' ఫ్యామిలీ ప్లాన్‌లో యాడ్‌ఆన్

**ప్రజాశక్తి-విజయవాడ అర్బన్:** ప్రముఖ టెలికాం ఆపరేటర్ అయిన వి ఫ్యామిలీ పోస్ట్‌పెయిడ్ ప్లాన్‌లలో కొత్త యాడ్-ఆన్ ఫీచర్‌ను తీసుకువచ్చిందని సంస్థ మార్కెటింగ్ హెడ్ కె.ఈశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. దీనిలో ప్రతి సభ్యునికి కేవలం రూ.299 అదనపు మొత్తంతో మొత్తం 8 మంది సెకండరీ సభ్యులను ప్రస్తుత ఫ్యామిలీ ప్లాన్‌కు జోడించవచ్చు అన్నారు. కస్టమర్‌లు వి యాప్ ద్వారా వారి ప్రస్తుత వి ఫ్యామిలీ ప్లాన్‌కు కుటుంబ సభ్యులను జోడించడానికి అనుకూలమైన మార్గాన్ని అందిస్తుందని తెలిపారు.. దీని ద్వారా సభ్యులందరూ అత్యుత్తమ ప్రయోజనాలను ఆస్వాదించవచ్చు.అన్నారు. వి యొక్క కొత్త యాడ్-ఆన్ ఫీచర్ తో, ఈ ప్లాన్‌లో భాగమైన ప్రతి సభ్యునికి 40 జిబి హై-స్పీడ్ నెలవారీ డేటా లభిస్తుందని తెలిపారు. కనెక్షన్‌కు రూ.299తో, ఇది మార్కెట్లో అత్యంత సరసమైన ఎంపికలలో ఒకటిగా నిలువటంతో పాటుగా అద్భుతమైన విలువ, సౌలభ్యాన్ని అందిస్తుందని తెలిపారు.

## మైనింగ్ భూముల పరిశీలన

**ప్రజాశక్తి-వత్సవాయి:** మండలంలోని వేముల నర్వ, వత్సవాయి, భీమవరం తదితరు గ్రామాల్లో మైనింగ్ భూములను ఏఆర్‌సిసి డిప్యూటీ కలెక్టర్ పోసిబాబు పరిశీలించారు. మైనింగ్‌పై ఫిర్యాదులు రావడంతో పరిశీలనకు వచ్చినట్లు అధికారులు తెలుపుతున్నారు. ప్రభుత్వ భూమిలోనే మట్టి తోలుతున్నారా ప్రైవేటు భూమిలో తోలుతున్నారా ప్రభుత్వ భూములు ఎక్కడ వరకు ఉన్నాయి అని పరిశీలించారు. పరిశీలనలో భాగంగా రికార్డులో రాసుకొని వెళ్లిపోయారు. ఆయన వెంట రూరల్ తాసిల్దార్ సుగుణ, వీఆర్వో స్వామి, హుస్సేన్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, మైనింగ్ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

## ఆహార నియమాలతో పిసిఒఎస్‌కు చికిత్స

**ప్రజాశక్తి-విజయవాడ అర్బన్:** పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్ (పిసిఓఎస్) కేసులు గణనీయంగా పెరుగుతున్నాయి.అని, ఆహార నియమాలు పాటిస్తే ఎటువంటి ఇబ్బందులు ఉండవని మ్యాక్స్ హెల్త్ కేర్ రీజినల్ హెడ్ రీతికా సమర్ధ తెలిపారు. నగరంలోని ఓ హోటల్లో ఏర్పాటు చేసిన అవగాహనా సదస్సులో ఆమె మాట్లాడారు. పిసిఓఎస్‌తో హార్మోన్ల అసమతుల్యత ఏర్పడటంతో పాటుగా మొత్తం ఆరోగ్యం, జీవక్రియ, బరువును ప్రభావితం చేస్తుంది అన్నారు. పిసిఓఎస్ బారిన పడినవారు తమ జీవనశైలి మార్పులు చేసుకోవటం ముఖ్యమైనప్పటికీ, తాము తీసుకునే ఆహారానికి కూడా అంతే ప్రాధాన్యత ఇవ్వాన్నారు.. పోషకాలతో నిండిన ఆహారం ఆరోగ్యాన్ని తెస్తుందని, ఆ తరహా ఆహారంలో బాదం ఒకటి అన్నారు. ఇవి రోజంతటికీ అవసరమైన శక్తిని అందిస్తాయని తెలిపారు. పిసిఓఎస్ బారినపడిన వారికి అనువైన, మరీ ముఖ్యంగా ఉదయం పూట సులభమైన, ఆరోగ్యకరమైన అల్పాహార ఎంపికలను సిఫార్సు చేస్తున్నారనీ, బాదం, ఓట్ మిల్క్ బ్రేక్‌ఫాస్ట్ స్మూతీ, క్వినోవా ఉప్మా, బాదంపప్పు పిండి పాన్ కేక్, ఆరోగ్యకరమైన మూంగ్ దాల్ చిల్లా, టాపింగ్స్‌తో హోల్ వీట్ టోస్ట్‌లు పిసిఓఎస్‌తో ఇబ్బంది పడేవారికి అనువైన అల్పాహారాలుగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

**ప్రజాశక్తి-వన్‌టౌన్:** యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని, కావున ప్రతి ఒక్కరి దినచర్యలో యోగాను భాగస్వామ్యం చేయాలని ఎస్‌కెపివి హిందూ హైస్కూల్స్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి డాక్టర్ వి. నారాయణరావు చెప్పారు. నగరంలోని కేబీఎన్ కళాశాలలో వ్యాయామ విభాగం, ఎన్ఎస్ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో కష్ణ యూనివర్సిటీ పిలుపుమేరకు నాలుగు రోజులు పాటు నిర్వహించే యోగాపై అవగాహన కార్యక్రమాలను గురువారం ప్రారంభించారు. తొలి రోజు అయిన గురువారం కళాశాలలో విధులు నిర్వహిస్తున్న ఆయాలచే (క్లాస్-4 ఉద్యోగులు) వ్యాయామ విభాగాధిపతి డి హేమచంద్రరావు యోగాసనాలు సాధన చేయించారు. కేబీఎన్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. కష్ణవేణి మాట్లాడుతూ ప్రతిరోజు యోగాసనాలు సాధన చేయటం ద్వారా శారీరిక, మానసికొల్లాసం కలుగుతుందని తెలియజేశారు. తమ కళాశాలలో ప్రతిరోజు యోగాసనాలు సాధన నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కేబీఎన్ కళాశాల వైస్

ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం. వెంకటేశ్వరరావు, పి. ఎల్. రమేష్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు ఎం. సాంబశివరావు, డి. పవన్ కుమార్, ఎం. శాంతి బాబు, ఎం.గౌతమీ దేవి తదితరులు పాల్గొన్నారు.

# కుక్కలు బాబోయ్.. కుక్కలు

**ప్రజాశక్తి-గన్నవరం :** గన్నవరం మండలంలోని గన్నవరం, బుద్దవరం, దావాజిగూడెం, కేసరపల్లి, ముస్తాబాద, సూరంపల్లి గ్రామాలలో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తూ ప్రజలను హడలెత్తిస్తున్నాయి. గన్నవరం గౌడ పేట, దావా జిగూడెం పామర్తి నగర్, దళితవాడ, కొత్తపేట తో పాటు పలు వార్డుల్లో కుక్కల బెడద తీవ్రమవడంతో భయభ్రాంతులకు గురవుతున్నారు. రాత్రిళ్ల ఒంటరిగా, వాహనాలపై వెళ్లే వారిపై విరుచుకుపడుతున్నాయి. కొత్తవారి మాట అలా ఉంచితే కాలనీ వారు వచ్చినా తరుముతూ కరుస్తున్నాయి. ఇక కొత్తవారి పరిస్థితి చెప్పనవసరం లేదు. ఒక్కసారి గుంపుగా చేరి కాటు వేస్తుండడంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. అంతేకాకుండా కొందరు యజమానులు రాత్రివేళల్లో పెంపుడు కుక్కలను వీధుల్లో వదిలేయడంతో అవి కనబడిన ప్రతి ఒక్కరిపై దాడికి దిగుతున్నాయి. వెంకట నరసింహ పురం, పామర్తి నగర్, రాజీవ్ కాలనీలలో వాహనదారులపై దాడిచేసి కరుస్తున్నాయి. ఇప్పటికే పలు ప్రాంతాల్లో కుక్కలు కరవడంతో చికిత్స పొందుతున్నారు. అధికారులు తక్షణమే కుక్కల నివారణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. కుక్కల నియంత్రణ విషయం పంచాయతీ కార్యదర్శులను అడగ్గా వాటిని చంపకూడదని కోర్టు ఉత్తర్వులు ఉన్నాయని, పట్టించి వేరే ప్రాంతాలకు పంపడానికి అవకాశం ఉన్నా వాటిని పట్టుకోడానికి మనుషులు ముందుకు రాకపోవడంతో ఇబ్బంది అవుతుందన్నారు. పంచాయతీలో నిధులు లేకపోవడం వల్ల చాలా మంది కార్యదర్శులు కుక్కల విషయం పట్టించుకోవడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు.

**కుక్కల సంతతి నివారణకు చర్యలు**

**రాజేంద్ర ప్రసాద్, గన్నవరం కార్యదర్శి**

కుక్కలను చంపేందుకు మాకు ఎలాంటి అధికారం లేదు. ప్రజలు ఆందోళన చెందవద్దు. వాటిని పట్టించేందుకు ఓ ప్రణాళిక రూపొందిస్తున్నారు. నిధులు రాగానే కుక్కలను పట్టించి వేరే ప్రాంతాలకు తరలిస్తాం.

## ప్రసాదరావుకు ఘన నివాళి

**ప్రజాశక్తి-మోపిదేవి :** కొండపల్లి ప్రసాదరావు ప్రథమ వర్ధంతి కార్యక్రమం గురువారం మోపిదేవి శివారు రావివారిపాలెం గ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమానికి అమరావతి జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు, విశ్రాంత డీఎస్పీ పోతు రాజు, హాజరై కొండపల్లి ప్రసాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కొండపల్లి ప్రసాదరావు తన సర్వీస్ కాలంలో ఎంతో నిబద్ధత గా ఉద్యోగ బాధ్యతలను నిర్వహించారని ఈ సందర్భంగా పలువురు కొనియాడారు. నివాళు లర్పించిన వారిలో తాడిగడపకి చెందిన రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ తాతపూడి గణేష్, అవనిగడ్డ వైస్ ఎంపీపీ పులిగడ్డ పిచ్చేశ్వరరావు, జేజే లిఫ్టింగ్ అండ్ షిఫ్టింగ్ అధినేత సాయి, పాగోలు రాజేంద్ర ప్రసాద్, కే. కొత్తపాలెం శివాలయ వ్యవస్థాపకురాలు రామశెట్టి నాగరాణి ఉన్నారు.

రోడ్లను ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ బోడే ప్రసాద్

## రోడ్డు ప్రారంభం

**ప్రజాశక్తి-కంకిపాడు :** కంకిపాడు మండలంలోని కాసరనేనివారిపాలెంలో నూతనంగా నిర్మించిన రోడ్లను పెనమలూరు ఎంఎల్ఎ బోడె ప్రసాద్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లె పండుగలో భాగంగా 45 లక్షల రూపాయలతో రోడ్లు నిర్మించామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఉమ్మడి కృష్ణా జిల్లా ప్రచార కమిటీ కోఆర్డినేటర్ పులికామేశ్వరరావు, ఎంపీపీ రాజలక్ష్మి, గ్రామ సర్పంచ్ పెద్ది వరప్రసాద్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఖాళీ పోస్టుల వివరాలు ప్రకటించాలని యుటిఎఫ్ వినతి

డిఇఒకు వినతిపత్రం అందిస్తున్న యుటిఎఫ్ నాయకులు

**ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) :** పాఠశాలల పునః వ్యవస్థీకరణ అనంతరం జిల్లాలోని అన్ని క్యాడర్లకు సంబంధించిన పోస్టుల వివరాలు, ఖాళీల వివరాలు ప్రకటించాలని యుటి ఎఫ్,కృష్ణా జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురువారం విద్యాశాధికారి పివిజె రామారావు కి వినతి పత్రం అందజేశారు. అలాగే పదోన్నతులు సంబంధించిన పోస్టుల వివరాలు కూడా తెలియపర చాలని కోరారు. డిఈఓని కలిసిన వారిలో యుటిఎఫ్ కృష్ణాజిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎండి షౌకత్ హుస్సేన్, బి కనకారావు, గౌరవాధ్యక్షులు జె లెనిన్ బాబు లు ఉన్నారు.

## తోపుడు బండ్లు పంపిణీ

**ప్రజాశక్తి - మంగళగిరి :** టీడీపీ నాయకులు ఉమా యాదవ్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు డాక్టర్ తాడిబోయిన మహేష్ యాదవ్ తన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ స్ఫూర్తితో ఐదు మంది చిరు వ్యాపారులకు తోపుడు బండ్లు అందజేశారు. రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్ధసారథి, టీడీపీ పట్టణ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు చేతుల మీదగా చిరు వ్యాపారులకు బండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉమా యాదవ్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ప్రతినిధులు కర్రేటి సురేష్ బాబు, గడవర్తి నాగేశ్వరరావు, సురేష్ బాబు, రాంబాబు, తాడిబోయిన గోపి కృష్ణ, బట్టు రామకఅష్ణ, తన్నీరు తరుణ్ తదితరుల తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత

**ప్రజాశక్తి-కంకిపాడు :** నెప్పల్లిలో అకాల వర్షంకు దెబ్బతిన్న పూరిల్లు బాధితులకు అమ్మాజీ చారిటబుల్ ట్రస్ట్ అండగా నిలిచింది. ఇల్లు దెబ్బతిన్న వారికి ఆర్థిక సాయం అందించారు. ఆపదలో ఉన్నవారిని అందుకోవడంలో తమ చలసాని నాగమణి ఫౌండేషన్ (అమ్మాజీ చారిటబుల్ ట్రస్ట్) ముందుంటుందని ట్రస్ట్ అధినేత చలసాని అరుణప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఇందులో టీడీపీ నేత కొలుసు గోవింద్ పాల్గొన్నారు.

## విద్య, డేటా ప్రాసెసింగ్ కార్యదర్శులను టెక్నికల్ పోస్ట్‌గా గుర్తించాలని వినతి

**ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) :** వార్డు విద్య, డేటా ప్రాసెసింగ్ కార్యదర్సులను టెక్నికల్ పోస్ట్‌గా గుర్తించాలని కోరుతూ వార్డు విద్యా కార్యదర్శులు రాష్ట్ర గనులు, ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర ను బుధవారం ఆయన నివాసంలో కలసి వినతి పత్రం అందజేశారు. వార్డు విద్య, డేటా ప్రాసెసింగ్ కార్యదర్శి లను టెక్నికల్ పోస్ట్ గా గుర్తించి సరైన టెక్నికల్ క్యాడర్ ప్రమోషన్ ఛానల్ కల్పించాలని వినతి పత్రం లో కోరారు. అలాగే వివిధ ప్రభుత్వ శాఖ కార్యాలయాలలో టెక్నికల్ లేదా ఐ టి సహాయకులు గా స్కూల్ ఎడ్యుకేషన్, టెక్నికల్ ఎడ్యుకేషన్, హయ్యర్ ఎడ్యుకేషన్ శాఖలలో సాంకేతిక సిబ్బంది గా,సీనియర్ అసిస్టెంట్ పేస్కేల్ కు తక్కువ కాకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. తమ విజ్ఞప్తిపై మంత్రి సానుకూలంగా స్పందించారనివినతి పత్రాన్ని ముఖ్యమంత్రికి పంపుతానని హామీ ఇచ్చారన్నారు. మంత్రిని కలసిన వారిలో మచిలీపట్నం విద్యా కార్య దర్శుల జేఏసీ ప్రెసిడెంట్ శ్రీనివాసరావు సెక్రెటరీ సుధీర్ , సభ్యులు రానా,కాళి చరణ్ , తపస్వి పాల్గొన్నారు.

మంత్రికి వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

## ఈవీ ఛార్జింగ్ సొల్యూషన్‌లను ప్రారంభించిన మంత్రి

ప్రారంభిస్తున్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**ప్రజాశక్తి- తాడేపల్లి :** ఆంధ్రప్రదేశ్‌లో పరిశుభ్రమైన, పర్యావరణహిత ఇంధనాన్ని ప్రోత్సహించే విధంగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఎంఎస్ఎంఈ శాఖ మంత్రి డా. కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. భవిష్యత్తు విద్యుత్ వాహనాల దేనని, వాటిని ప్రోత్సహించేందుకు సబ్సిడీలు, రాయితీల తోపాటుగా అవసరమైన సహకారాన్ని అందిస్తున్నామని స్పష్టం చేశారు. విజయవాడ క్లబ్‌లో గురువారం ప్రముఖ విద్యుత్ వాహనాల ఉత్పత్తుల తయారీ సంస్థ డీజేటీ హైకా ఆధ్వర్యంలోని అధునాతన ఈవీ ఛార్జింగ్ మౌలిక సదుపాయాలను మంత్రి డాక్టర్ శ్రీనివాస్ ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పరిశుభ్రమైన, స్థిరమైన రవాణాను ప్రోత్సహించే దిశగా ఒక అద్భుతమైన అడుగు ఇది అని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో భాగంగా డీజేటీ హైకా అభివృద్ధి చేసిన 60 కిలోవాట్ డీసీ ఫాస్ట్ ఛార్జింగ్ మెషిన్, 240 కిలోవాట్ డీసీ అల్ట్రా-ఫాస్ట్ ఛార్జింగ్ మెషిన్, 3.3 కిలోవాట్, 7.4 కిలోవాట్ ఏసీ ఛార్జర్‌లను రాష్ట్రంలో ప్రారంభించడం ఒక గొప్ప ముందడుగు అని పేర్కొన్నారు.

## వేసవి శిక్షణా శిబిరం

**ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** భాషా సామర్థ్యం పెంపొందించేందుకు కథలు ఎంతగానో ఉపయోగ పడతాయని జై భీమ్ యువజన సేవా సంఘం అధ్యక్షులు గోట్రు నాగబాబు అన్నారు. వేసవి విజ్ఞానం శిబిరాన్ని స్థానిక గ్రేడ్2 శాఖ గ్రంథాలయంలో విద్యార్థులకు గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిల్లలకు జనరల్ నాలెడ్జ్ పై అవగాహన కల్పించారు. అనంతరం గ్రూపులుగా కూర్చోబెట్టి క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాల అధికారిని టి. వాణి పాల్గొన్నారు.

## 'చలో విజయవాడ'ను జయప్రదం చేయండి

**ప్రజాశక్తి- తాడేపల్లి :** జూన్ 5వ తేదీన రాష్ట్ర ఉద్యోగుల సంఘం నిర్వహిస్తున్న చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు చాంద్ బాషా పిలుపునిచ్చారు. గురువారం తాడేపల్లి మున్సిపల్ జోనల్ కార్యాలయంలో ఉద్యోగుల సమావేశం నిర్వహించారు. అనంతరం చలో విజయవాడ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు చాంద్బాషా మాట్లాడారు. జిల్లా సంయుక్త కార్యదర్శి లక్ష్మీనారాయణ, మంగళగిరి తాలూకా యూనిట్ అధ్యక్షులు మురళి, కార్యదర్శి మాధవరావు, ఉపాధ్యక్షులు సుభాషిణి, ఆర్గనైజింగ్ కార్యదర్శి గంగాభవాని పాల్గొన్నారు.

## హెచ్ఐవిపై అవగాహన

**ప్రజాశక్తి- తాడేపల్లి :** గుంటూరు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ మరియు స్థానిక మారుతీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గురువారం నులకపేట, ఉండవల్లి సెంటర్లలో హెచ్ఐవి ఎయిడ్స్ పై వీధినాటికల్ ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తాడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు పి శాంతకుమారి మాట్లాడుతూ విచ్చలవిడి శఅంగారం ద్వారా హెచ్ఐవి ఇలాంటి వ్యాధులు సోకే అవకాశం ఉందని చెప్పారు. ఎల్టి రాఘవేంద్ర, ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ప్రాజెక్టు మేనేజర్ పి గంగాభవాని పాల్గొన్నారు.

## ఉదయ్‌కు ఎంఎల్ఎ అభినందనలు

**ప్రజాశక్తి-అవనిగడ్డ :** లండన్‌లోని రాయల్ బరో ఆఫ్ కౌన్సిలింగ్ టన్, చే ల్సియా డిప్యూటీ మేయర్ గా బాధ్యతలు స్వీకరించిన తొలి భారతీయుడు ఆ రి యన్ ఉదయ్ ఆరేటికి అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ శుభాకాంక్షలు తెలిపారు. గురువారం ఈ మేరకు విలేకరులకు సమాచారం అందజేస్తూ ఆరియాన్ ఉదయ్ 2018లో సెంట్రల్ లండన్ కౌన్సింగ్ టన్ చే ల్సియాకు మొదటి భారతీయ కౌన్సిలర్( ఎమ్మెల్యేకు సమానమైన పదవి) గౌరవం పొందారని తెలిపారు. భారతదేశం నుంచి యూకే వెళ్లి అనేక సవాళ్లు ఎదుర్కొని దఢ సంకల్పం స్పష్టమైన దక్పథంతో రాజకీయంగా ఎదుగుతున్న ఆ రి యా న్ ఉదయ్కు ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ శుభాభినందనలు తెలిపారు.

# ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణకు సహకరించాలి : డిఆర్‌ఓ

**ప్రజాశక్తి-విజయవాడ:** ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణలో రాజకీయ పక్షాలు అధికారులకు సహకరించాలని, అర్హులైన యువత ఓటర్లుగా నమోదు చేసుకునేలా ప్రోత్సహించాలని డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు.గురువారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో డీఆర్‌వో లక్ష్మీనరసింహం సమావేశం నిర్వహించారు. ఈసీఐ ఆదేశాల మేరకు ఎన్నికల వ్యవస్థను బలోపేతం చేసే లక్ష్యంతో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఈఆర్‌వో, డీఈవో, సీఈవో తమతమ పరిధిలో ప్రతినెలా సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాజకీయ పక్షాలు వారి బూత్ లెవెల్ అసిస్టెంట్లకు సూచనలు చేసి వారి పరిధిలోని బూత్ లెవెల్ అధికారులతో సమన్వయం చేసుకొని అర్హులైన వారు ఓటరుగా నమోదు చేసుకునేందుకు సహకరించాల్సిందిగా కోరారు. ప్రస్తుత ఓటర్ల జాబితాలో ఎవరైనా మరణించినా, శాశ్వతంగా వలస వెళ్లినా వారి పేర్లను బీఎల్‌వోకు తెలియపరచాలన్నారు. ఓటరు జాబితాలో ఏవైనా మార్పులు, ఓటరు కార్డులో ఏవైనా తప్పులు ఉంటే వారి విషయమై ఫారం-8 నమోదు చేసి, సరిచేసేందుకు సహకరించాల్సిందిగా కోరారు. జిల్లాలో ఫారం 6, ఫారం 7, ఫారం 8 అర్జీలకు సంబంధించిన వివరాలను తెలియజేసి సమాచారాన్ని రాజకీయ పక్షాలకు అందజేశారు. రాష్ట్రానికి సంబంధించి శ్రీకాకుళం నుంచి బాపట్ల జిల్లా వరకు 1 నుంచి 100 నంబర్ల నియోజకవర్గాల వరకు ఒక్కో నియోజకవర్గం నుంచి ఒక్కో బీఎల్‌వో లేదా బీఎల్‌వో సూపర్‌వైజర్‌కు జూన్ 12-13 తేదీల్లో న్యూఢిల్లీలో మొదటి విడత శిక్షణ ఉంటుందని ఎన్నికల సంఘం తెలియజేసినట్లు వివరించారు. సమావేశంలో రాజకీయ పక్షాల ప్రతినిధుల సందేహాలను డీఆర్‌వో నివత్తి చేశారు.సమావేశంలో ఎన్నికల సెల్ సూపరింటెండెంట్ సలీమ్, డీవీ కృష్ణ (సీపీఎం), కె.పరమేశ్వరరావు (ఆప్), తరుణ్ కాకాని (బీజేపీ), బి.అనిల్ (టీడీపీ), జె.శ్రీనివాస్ (జనసేన) పాల్గొన్నారు.

రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడుతున్న డిఆర్‌ఓ లక్ష్మీనరసింహం

## 28వ డివిజన్‌లో సామూహిక సీమంతాలు

**ప్రజాశక్తి-విజయవాడ:** స్థానిక 28వ డివిజన్ దుర్గాపురం మోడరన్ సూపర్ మార్కెట్ ఎదురు కార్పొరేటర్ వీరమాచనేని లలిత కిషోర్ ఆధ్వర్యంలో మహిళలకు సామూహిక సీమంతాలు ఏర్పాటుచేసి ఎమ్మెల్యే బొండా ఉమా చేతుల మీదుగా మహిళలకు చీర, పసుపు కుంకుమ అందజేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ నియోజకవర్గంలోని 28వ డివిజన్లో టిడిపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున చెల్లెళ్ల అందరికీ కూడా శ్రీమంతం కార్యక్రమం అంగన్వాడి టీచర్ల ద్వారా ప్రభుత్వపరంగా గర్భిణీ అక్క, చెల్లెమ్మలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేయడం జరుగుతుందన్నారు. గర్భం ధరించినటువంటి ఆడపడుచుకి పౌష్టికాహార ఇవ్వటం, గుడ్లు, పాలు ప్రొవిజన్స్ అన్నీ కూడా ఇచ్చి వాళ్ళ బిడ్డను ప్రసవించే వరకు కూడా ప్రభుత్వ బాధ్యత తీసుకొని అంగన్వాడి వ్యవస్థ ద్వారా అంగన్వాడీ సూపర్వైజర్లు అంగన్వాడీ టీచర్లు అంగన్వాడీ ఆయాలు ద్వారా భవిష్యత్తులో కూడా దీన్ని మరింతగా కొనసాగిస్తామని అన్నారు. డెలివరీ అయినాక గవర్నమెంట్ హాస్పిటల్లో ఫ్రీ డెలివరీ అయినాక అక్కడ కూడా నమోదు చేసి బేబీ కిడ్స్ కూడా తెలుగుదేశం ప్రభుత్వం నవజాత శిశువుల ఆరోగ్యం కోసం 11 వస్తువులతో కూడిన బేబీ కిట్, బేబీ కిట్‌లో దోమతెర, పరుపు, వాటర్‌ప్రూఫ్ బెడ్‌షీట్, డ్రెస్, వాషబుల్ నేప్కిన్స్, టవల్, పౌడర్, షాంపూ, ఆయిల్, సోప్, రాటిల్ టాయ్ కూడా అందించనున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు గొర్ల శ్రీను, ప్రధాన కార్యదర్శి పవన్, అనిల్, నాగరాజు,సోమినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## జగన్‌ను కలిసిన ఎంపిపి బషీర్

**ప్రజాశక్తి-కంచికచర్ల:** తాడేపల్లి వైసిపి కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌ను గురువారం ఎమ్మెల్సీ మొండితోక అరుణ్‌కుమార్‌తో కలిసి కంచికచర్ల మండలం పరిషత్ అధ్యక్షుడు షేక్ మలక్ బషీర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మలక్ బషీర్ మండలములోని వైసిపి కార్యకర్తలు కూటమి ప్రభుత్వంలో ఎదుర్కొంటున్న సమస్యలను జగన్ దృష్టికి తీసుకువెళ్లారు.

## గ్రీన్ ట్యాక్స్ తగ్గింపుపై డ్రైవర్ల హర్షం

**ప్రజాశక్తి-మైలవరం:** ట్రాన్స్పోర్ట్ వాహన యజమానులకు, డ్రైవర్లకు భారంగా మారిన గ్రీన్ ట్యాక్స్ తగ్గింపుపై మైలవరం లారీ ఓనర్స్ అండ్ వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం హర్షం వ్యక్తం చేశారు. విజయవాడ బైపాస్ రోడ్ లోని మైలవరం లారీ ఓనర్స్ కార్యాలయం వద్ద సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రినారా లోకేష్ ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు యూనియన్ నాయకులు మాట్లాడుతూ గతంలో గ్రీన్ టాక్స్ వల్ల చిన్నాచితక ట్రాన్స్పోర్ట్ వాహనాల యజమానులకు భారంగా మారిందని ప్రస్తుత కూటమి నాయకులు గ్రీన్ టాక్స్ ను తగ్గించడంతో చిన్న వాహనదారులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో లారీల యజమానులు, వర్కర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## నీటి వనరులను సందర్శించిన మెప్మా రాష్ట్ర మిషన్ డైరెక్టర్

**ప్రజాశక్తి - మంగళగిరి రూరల్**

ఆంధ్రప్రదేశ్‌లోని మెప్మా రాష్ట్ర మిషన్ డైరెక్టర్ ఎన్. తేజ్ భరత్, అమృత్ మిత్ర కార్యక్రమం కింద ఉమెన్ ఫర్ ట్రీస్ చొరవలో భాగంగా నీటి వనరులను గురువారం సందర్శించారు. ఆయనతో పాటు స్వయం సహాయక బృందం (ఎస్‌హెచ్‌జి) సభ్యులు, మున్సిపల్ కమిషనర్ మరియు ఇతర ముఖ్య భాగస్వాములు కూడా ఉన్నారు. ఈ పర్యటన సందర్భంగా, మిషన్ డైరెక్టర్ సమావేశమైన ఎస్‌హెచ్‌జి సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ ఉమెన్ ఫర్ ట్రీస్ ప్రచారం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. పట్టణ పచ్చదనం, వాతావరణ ప్రాముఖ్యత మరియు సమాజం నేతృత్వంలోని పర్యావరణ స్థిరత్వంలో దాని పాత్రను ముఖ్యఉదేశాలను వివరించారు. ఈ రోజు కాజ గ్రామములో అమృత మిత్ర 2.0 పథకము (NOGU women for Trees) చేయటం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసినటువంటి గౌరవ మెప్మా మిషన్ డైరెక్టర్ తేజ్ భరత్, నగర పాలక సంస్థ కమీషనర్ అలీం భాషా, మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ విజయలక్ష్మీ, టౌన్ ప్లానింగ్ ఇంజనీరు సెక్షన్ మరియు మెప్మా సిబ్బంది మరియు స్వయం సహాయక సభ్యులు, రైతులు పాల్గొన్నారు. ప్రతి ఒక్క మహిళా ఒక మొక్క నాటి ఆ ప్రాంతం మొత్తం గ్రీవర్‌గా ఉండాలి అని మన ముఖ్య మంత్రిగారి యొక్క ఆ కాంక్ష ,వారి యొక్క ఆలోచన దిశగా మహిళా సంఘాలను ప్రోత్సహిస్తూ ప్రభుత్వం లో భాగస్వామంగా చేస్తూ పర్యవరణ కాలుష్య రహిత వాతావరణాన్ని నిర్వహించాలనేది ప్రభుత్వ ఉద్దేశము.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ

**ప్రజాశక్తి-విజయవాడ**

సెంట్రల్ నియోజకవర్గం టిడిపి కార్యాలయంలో స్థానిక 31వ డివిజన్ ముత్యాలంపాడుకు చెందిన వివిఎస్ రామాంజనేయులు రూ. 95,198, పెండ్యాల రంగబాబు రూ. 33,058 , 28వ డివిజన్ భాను నగర్ కు చెందిన కామోజుల నారాయణరావుకు రూ.55,524 సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బొండా ఉమ మాట్లాడుతూ పేద ప్రజలకు ఆర్ధిక భరోసా కల్పిస్తూ సిఎంఆర్‌ఎఫ్ నిధులతో సీఎం చంద్రబాబు ఎంతో మందిని ఆదుకుంటున్నారని, ఆపదలో ఉన్న వారికి అండగా ఉండటమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.అత్యవసర పరిస్థితుల్లో ఉండి వైద్యం చేయించుకోలేని వారికి చేయూతనిస్తూ ముఖ్యమంత్రి సహాయనిది పేదలకు వరంలా మారింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో 28వ డివిజన్ ఇంచార్జ్ వీరమాచినేని కిషోర్, ఘంటా కృష్ణమోహన్, 31వ డివిజన్ అధ్యక్షులు గడ్డం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## 170వ రోజుకు చేరిన దీక్షలు

**ప్రజాశక్తి- తాడేపల్లి**

తమకు న్యాయంగా రావలసిన బకాయిల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికు లు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు గురువారం నాటికి170 రోజుకి చేరుకున్నాయి. దీక్షలను యూనియన్ నాయకులు కూరపాటిస్టీవెన్ ప్రారంభించారు. దీక్షలో ఎం. పిచ్చయ్య, కె.అగ్గయ్య, సాంబశివరావు, నవనీతం, ఇమాంబి, శారమ్మ కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఆశీర్వాదం, ఎం.సుబ్బారావు, సాంబయ్య, తుపాకుల నాగేశ్వరరావు, రమాదేవి, దుర్గాభవాని, ఇమాంబి, డి .నాగేశ్వరరావు, ఖాసీం, ఇస్మాయిల్, రమణమ్మ పాల్గొన్నారు.

# అరుదైన వ్యక్తిత్వం 'బొప్పన' సొంతం

### 'రేపటికోసం' వ్యవస్థాపకులు విజయకుమార్ సంస్మరణ సభలో వక్తలు

**ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్**

అమరావతి సాంస్కృతిక చైతన్య వేదిక అధ్యక్షుడు, అమరావతి రైతు ఉద్యమ గేయ రచయిత, 'రేపటికోసం' వ్యవస్థాపకులు, విశ్రాంత పోలీసు అధికారి బొప్పన విజయకుమార్ సంస్మరణ సభ మంగళగిరి ఇప్పటం రోడ్లో గల వరుణ్ రెసిడెన్సీలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై జరిగింది. ఈ సభకు అమరావతి సాంస్కృతిక చైతన్య వేదిక కార్యదర్శి, ప్రజాగాయకుడు పి.వి. రమణ అధ్యక్షత వహించారు. సభలో పలు సాహిత్య, సాంస్కృతిక, రైతు, కళా రంగాల నాయకులు, విశ్రాంత పోలీసు అధికారులు పాల్గొని విజయకుమార్ కి నివాళులు అర్పించారు. సిపియం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ- ఉద్యమాలను అణచివేసే పోలీసు వత్తిలో వున్నప్పటికీ ప్రజా ఉద్యమాలను ప్రోత్సహించే మానవీయ కోణం విజయకుమార్‌లో చూశానన్నారు. సాహిత్య, సాంస్కృతిక కళా సంఘాలకు, ఉద్యమ సంఘాలకు ఆయన మరణం ఒక గొప్ప వెలితి అని ఆయన అన్నారు. రాజధాని ఐక్య కార్యాచరణ సమితి బాధ్యులు పువ్వాడ సుధాకర్ మాట్లాడుతూ- అమరావతి రైతు ఉద్యమంలో విజయకుమార్ పాత్ర ఎంతో కీలకమైందన్నారు. ఎప్పటికప్పుడు ఉద్యమాన్ని చైతన్యవంతం చేయడానికి ఆయన చూపిన చొరవ, అందించిన సహకారం తెలుగుజాతి మర్చిపోదన్నారు. ప్రజానాట్యమండలి పూర్వ కార్యదర్శి కాళిదాసు మాట్లాడుతూ- ప్రజానాట్యమండలి కార్యక్రమాల్లో విజయకుమార్ నిర్వహించిన బాధ్యతాయుత పాత్రను గుర్తుచేసుకున్నారు. కళాకారులకు విజయకుమార్ అందించిన సహకారాన్ని చాలా ఆర్ధ్రంగా చెప్పారు. నవ్యాంధ్ర రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి, రేపటికోసం మాసపత్రిక అసోసియేట్ ఎడిటర్ కలిమిశ్రీ మాట్లాడుతూ- పత్రిక నిర్వహణలో తనకు ఎంతో స్వేచ్ఛనిచ్చేవారన్నారు. విజయకుమార్ రాసిన సంపాదకీయాలు ఎంతో స్ఫూర్తివంతంగా వుండి, మేధావుల్ని సైతం కదిలించాయన్నారు. ఈ పత్రిక ద్వారా ఎంతోమంది కొత్త రచయితల్ని, కార్టూనిస్టుల్ని, చిత్రకారుల్ని ప్రోత్సహించారన్నారు. ప్రజానాట్యమండలి కార్యదర్శి అనిల్కుమార్, అమరావతి పరిరక్షణ సమితి- అధ్యక్షుడు పి.వి.మల్లికార్జునరావు, మంగళగిరి బుద్ధవిహార వ్యవస్థాపకుడు రేకా కష్ణార్జునరావు తదితరులు పాల్గొని విజయకుమార్ వున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. విజయకుమార్ కుమార్తెలు సునీలా శ్రీనివాసిని, నీలిమా దుర్గ మాట్లాడుతూ - ఇంతమంది మేధావుల అభిమానాన్ని సంపాదించుకున్న నాన్నకు కూతుర్లుగా పుట్టడం ఎంతో గర్వకారణంగా వుందన్నారు. ఈ సభలో ప్రజాగాయకులు పి.వి.రమణ, లెనీనా, రంగం రాజేష్, కంచర్ల కాశయ్య పాడిన పాటలు అందరి మనసుల్ని తడిపేశాయి.

బొప్పన విజయకుమార్‌కు నివాళులర్పిస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, తదితరులు

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.